


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :186 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 09 - జనవరి - 2026

## ఎయిర్‌ఇండియాకు 8ఏళ్ల తర్వాత తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్




ఎనిమిదేళ్ల తర్వాత తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్‌ను అందుకున్న ఎయిర్ ఇండియా

రాబోయే కొద్ది రోజుల్లో భారత్?కు చేరనున్న విమానం

ఢిల్లి : టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిర్ ఇండియా ఎనిమిదేళ్ల విరామం తర్వాత తన తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్‌ను అందుకుంది. బోయింగ్ తయారు చేసిన 787-9 డ్రీమ్‌లైనర్ విమానం తాజాగా ఎయిర్ ఇండియా ఫ్లీట్‌లో చేరింది. ఇది ఎయిర్ ఇండియాకు ఎనిమిదేళ్ల తర్వాత వచ్చిన తొలి డ్రీమ్‌లైనర్ కావడం విశేషం. అంతేకాదు 2022లో ప్రైవేటీకరణ అనంతరం ఎయిర్ ఇండియా తీసుకున్న తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్ కూడా ఇదే కావడం మరో విశేషం. అధికారుల సమాచారం ప్రకారం, అమెరికాలోని సియాటిల్ సమీపంలోని మిగతా..2లో

## మోదీ సర్కారుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసేవారని ఆరోపణ

కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని వెల్లడి

హైదరాబాద్ : మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తానంటే అంగీకరించేది లేదన్న ముఖ్యమంత్రి

2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు గెలుచుకుని ఉంటే రాజ్యాంగాన్నే మార్చివేసేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మిగతా..2లో

## నిధులు మళ్లించిన కేఆర్ఎంబీ.. చోద్యం చూస్తున్న ప్రభుత్వం



తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రీల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ, తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప రెండేళ్ల నుంచి కేంద్రం చేసిందేమీ లేదన్నారు.

హైదరాబాద్, జనవరి 08: నదీ జలాల వినియోగంలో లెక్కలు తేల్చే టెలిమెట్రీల ఏర్పాటు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల వినియోగ లెక్కలు తేల్చేందుకు టెలిమెట్రీల కోసం కేటాయించిన రూ.4.18 కోట్ల నిధులను కేఆర్ఎంబీ దారి మళ్లిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూడటం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. మిగతా..2లో

## సీఎం రేవంత్‌తో హిమాచల్ ప్రదేశ్ మంత్రి భేటీ..

# విద్యా విధానంపై ఆరా..

- తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డితో హిమాచల్ ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్ సమావేశమయ్యారు.
- రాష్ట్రంలో విద్యా విధానంపై ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులను సీఎం రేవంత్‌ను అడిగి ఆయన తెలుసుకున్నారు.



హైదరాబాద్, జనవరి 08: ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని త్వరలో తెలంగాణలో అమలు చేయనున్నట్లు హిమాచల్‌ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని సైతం కల్పించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయనకు రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సచివాలయంలో ఇవాళ(గురువారం) సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న విద్యా విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి రోహిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మల్లెపల్లిలోని ఐటీఐని సందర్శించాలని మిగతా..2లో

## దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్

# కేటీఆర్ కు పొంగులేటి సవాల్

- నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్
- ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న వల్లే కాలేదని ఎద్దేవా
- మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని వ్యాఖ్య



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చేయాలని సవాల్ చేశారు. జిల్లా పర్యటనకు వచ్చి గొప్పలు చెప్పడం మానుకోవాలని చెప్పారు. కేటీఆర్ నిన్న ఖమ్మం జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ పర్యటనపై పొంగులేటి స్పందిస్తూ కేటీఆర్ పై విమర్శలు గుప్పించారు. మిగతా..2లో

## వీధి కుక్కల వివాదంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..



దేశంలో కొంత కాలంగా పెరుగుతున్న వీధి కుక్కల దాడులు, కుక్క కాటు సంఘటనలపై దాఖలైన పిటిషన్లను విచారిస్తున్న సందర్భంగా సుప్రీం కోర్టు పలు సంచలన వ్యాఖ్యలు చేసింది.

ఢిల్లీ: దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్క ల దాడులు, కుక్క కాటు సంఘటనలపై దాఖలైన పిటిషన్ల(జూవేఱ-ఱశీఅం)ను సుప్రీంకోర్టు (గురువారం) మరోసారి విచారించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వీధి కుక్కల బెడదపై చర్చ జరుగుతున్న సమయంలో ధర్మాసనం స్పందిస్తూ.. మిగతా..2లో

## వాటికి అడ్డు చెప్పవద్దని

# ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది

- కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారని ఆరోపణ
- పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారన్న బండి సంజయ్
- అప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోలేదని విమర్శ



ఢిల్లి : ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న నీటి ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పకూడదని ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. నీటి పంపకాల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న వాగ్యుద్ధం నేపథ్యంలో ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉండగా, కేవలం 299 టీఎంసీలకు మాత్రమే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు అంగీకారించారని ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ప్రజలను పదేపదే మోసం చేశారని ఆయన ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మిగతా..2లో

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మంత్రులు కొండా సురేఖ, సీతక్క..

# బీఆర్ఎస్ అధినేత ఆత్మీయ పలకరింపు

- మేడారం జాతరకు ఆహ్వానం పలికేందుకు ఎర్రవెల్లికి చేరుకున్న మంత్రులు
- "బాగున్నారా అమ్మా" అని పలకరించిన కేసీఆర్
- మంత్రులకు అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో కేసీఆర్ సత్కారం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్కలను మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. తన నివాసానికి వచ్చిన మంత్రులను "బాగున్నారా అమ్మా" అని ఆయన అప్యాయంగా పలకరించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందజేసేందుకు మంత్రులు ఎర్రవెల్లిలోని ఆయన ఫామ్‌హౌస్‌కు వెళ్లారు. వారిని ఆయన మర్యాద పూర్వకంగా పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. మంత్రులు కేసీఆర్‌కు ఆహ్వాన పత్రికను, ప్రసాదంను అందజేసి, మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న జాతరకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందును మంత్రులు స్వీకరించారు. అనంతరం వారు కేసీఆర్ యోగక్షమాలు అడిగి తెలుసుకున్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ వద్ద మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ స్వాగతం పలికారు.

## అమరావతి రెండో దశ భూసేకరణపై

# జగన్ విమర్శలు




- అమరావతి రెండో దశ భూసేకరణపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం
- తొలిదశ భూముల్లోనే అభివృద్ధి చేయలేదని విమర్శ
- 50 వేల ఎకరాలకే లక్ష కోట్లు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్న
- చంద్రబాబు, ఆయన బినామీల కోసమే ఈ ప్లాన్ అని ఆరోపణ
- రాజధాని పేరుతో రైతులను వంచిస్తున్నారని వ్యాఖ్య

## మున్సిపల్ ఎన్నికల వేళ

# కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం

- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి.
- వారి ప్రచారాలకు చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలు సిద్ధం చేసింది.




హైదరాబాద్, జనవరి 08: రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఫిక్స్ చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

**అందుకోసమే ఈ భారీ సభలు..**

## జగన్ అవగాహన లేకుండా

# మాట్లాడుతున్నారు




- అసత్య ప్రచారం చేస్తున్నారు: మంత్రి నారాయణ
- రాజధానిపై జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ కౌంటర్
- జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదన్న మంత్రి– రెండో విడత భూ సమీకరణకు అనూహ్య స్పందన

మొదటి పేజీ తరువాయి

## మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

## జలాలు సముద్రం పాలైతే
## ఎవరికి ఉపయోగం - వాడుకుంటే మేలే కదా

అన్ని రకాల పంటలు కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతులను కూడా ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని తెలిపారు. పర్యాటకరంగం ఓ గేమ్ ఛేంజర్ అని ఈ రంగంలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. నీటి లభ్యత ఉంటే కొత్త పంటలు వేసుకోవచ్చు: సముద్రంలో కలిసే జలాలు 2 తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా అని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. నీరు ఊరికే సముద్రం పాలవుతే ఎవరికీ ఉపయోగం ఉండదని, నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చని తెలిపారు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లవచ్చని స్పష్టం చేశారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలని తేల్చిచెప్పారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లకు ఏడాది పాటు విద్యుత్ రాయితీలు కల్పిస్తే, తర్వాత అవే విద్యుత్ ఉత్పత్తి చేసుకుంటాయని తెలిపారు. చీరాల టూరిజం హబ్?గా మారుతోందని పర్యాటక రంగాన్ని అక్కడ మరింత ప్రోత్సహించాలని సూచించారు.

## అమరావతి రెండో దశ భూసేకరణపై జగన్ విమర్శలు

అమరావతి : అమరావతి రాజధానిలో రెండో దశ భూ సమీకరణ చేపట్టాలన్న ప్రభుత్వ ఆలోచనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మొదటి విడతలో సేకరించిన భూములనే అభివృద్ధి చేయకుండా మరోసారి భూములు తీసుకోవడం పిచ్చి పని అని అభివర్ణించారు. గురువారం తాడేపల్లిలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాజధాని కోసం మొదటి దశలో 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమిలో రోడ్లు, కరెంటు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడానికే లక్ష కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా చంద్రబాబే చెప్పారు. ఆ డబ్బు ఎక్కడి నుంచి, ఎప్పుడు వస్తుందో స్పష్టత లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు" అని జగన్ ప్రశ్నించారు. తొలిదశలో భూములు ఇచ్చిన రైతులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. "ఇలాంటి పరిస్థితుల్లో రెండో దశ పేరుతో మరో 50 వేల ఎకరాలు ఎందుకు సేకరిస్తున్నారు? మొత్తం లక్ష ఎకరాల అభివృద్ధికి రెండు లక్షల కోట్లు అవసరమవుతాయి. ఈ డబ్బంతా ఎక్కడి నుంచి తెస్తారు? కేవలం చంద్రబాబు, ఆయన బినామీలు దోచుకోవడానికే ఈ భూసేకరణ జరుగుతోంది" అని జగన్ ఘాటుగా ఆరోపించారు. రాజధాని అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, ప్రభుత్వం వారికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్‌తో హిమాచల్ ప్రదేశ్
## మంత్రి భేటీ.. విద్యా విధానంపై ఆరా..

మంత్రి రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలు కానున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై రోహిత్ కుమార్ ఆసక్తి కనబరిచారు. ఈ స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి.. సమగ్ర నివేదికను తమకు అందించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ మంత్రి కోరారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రేవంత్ రెడ్డి విజన్‌ను రోహిత్ కుమార్ అభినందనలతో ముంచెత్తారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్‌ప్రదేశ్ మంత్రికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకే చోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు సోదాహరణతో రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి వివరించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురానున్నట్లు ఆయనకు సీఎం రేవంత్ వివరించారు. అందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని.. త్వరలోనే పాలసీని తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డితోపాటు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## దమ్ముంటే ఖమ్మం జిల్లాలో పోటీ చెయ్:
## కేటీఆర్ కు పొంగులేటి సవాల్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలవడం మీ నాన్న తరం కాలేదు... నీ వల్ల ఏమవుతుందని అని అన్నారు. ముందు మీ ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించారని పొంగులేటి మండిపడ్డారు. ప్రభుత్వం జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ పవర్ ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. కేటీఆర్ మతి భ్రమించి రాహుల్ గాంధీ, గాంధీ కుటుంబంపై మాట్లాడుతున్నారని, సూర్యుడి పైకి ఉమ్మితే అది తిరిగి తన ముఖం మీదే పడుతుందని గమనించాలని అన్నారు. అవినీతి, దోపిడీలకు పేటెంట్‌గా ఉన్న కల్వకుంట్ల ఫ్యామిలీ గాంధీ కుటుంబం గురించి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. జాతీయ నాయకుడిని విమర్శిస్తే తాను కూడా జాతీయ నాయకుడినవుతానని తాపత్రయపడటంలో తప్పులేదు కానీ ఆశకు హద్దు ఉండాలని అన్నారు. ఎన్నికల్లో వరుసగా దెబ్బలు తిన్నా బుద్ధి తెచ్చుకోకుండా అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు రెఫరెండం అని చెప్పిన ఎన్నికల్లోనే ప్రజలు గూబ గుయ్యిమనిపించారు. జూబ్లీహిల్స్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. ఇప్పుడు రాబోయే మున్సిపల్ ఎన్నికలను సెమీ ఫైనల్స్ అంటున్నారు... దేనికి సెమీ ఫైనల్?" అంటూ ప్రశ్నించారు.

## వాటికి అడ్డు చెప్పవద్దని
## ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది

నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ తన వాటాను పూర్తిగా వాడుకోలేదని, అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పవద్దని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉందని, అయితే ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రస్తావన లేదని ఆయన అన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీల నీటిని తరలించారని, దీనిని తెలంగాణ కాంగ్రెస్ గానీ, బీఆర్ఎస్ గానీ గతంలో పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన తప్పిదాలు చూస్తే తనకు ఆశ్చర్యం కలుగుతోందని ఆయన అన్నారు.

## వీధి కుక్కల వివాదంపై
## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

'కుక్కలతో ఇన్ని బాధలు ఉన్నప్పుడు వాటిని ఎందుకు పెంచుకుంటున్నారు?. వాటి బదులు పిల్లుల(ఙ్ఘం)ను పెంచుకోండి. కనీసం అవి ఎవరిపై దాడి చేయవు కదా' అని చమత్కరించింది. ఇంట్లో ఎలుకలను నియంత్రించడంలో పిల్లులు సహాయపడతాయని కోర్టు పేర్కొంది. వీధి కుక్కలకు ఆహారం పెట్టే వాళ్లు.. వాటి వల్ల ప్రమాదాలు ఎదుర్కొంటున్న సాధారణ ప్రజల మధ్య జరుగుతున్న వాదనలను వింటున్న సందర్భంలో ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కుక్కల మూడ్ ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. అవి ఎప్పుడు దాడి చేస్తాయో ఎవరూ ఊహించలేరని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కుక్క కాటు బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. రేబీస్ వల్ల ప్రాణాలకు ముప్పు ఉందని కోర్టు అభిప్రాయపడింది. వీధి కుక్కలపై ప్రేమ ఉండొచ్చు.. కానీ వాటి వల్ల మనుషులకు ప్రమాదం ఉండకూడదు స్పష్టం చేసింది. కుక్కలు భయపడే మనిషి వాసనను పసిగట్టగలవు, ఆ విషయాన్ని గ్రహించినప్పుడు వాళ్లపై దాడి చేస్తుంది. ఇది వ్యక్తిగత అనుభవం నుంచి మాట్లాడుతున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల నుంచి ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు, ఆసుపత్రులకు వచ్చే రోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కోర్టు పేర్కొంది. పాఠశాలలు, కోర్టు ప్రాంగణాలు, హాస్పిటల్స్, ఎక్కువగా జనసంచారం ఉన్న ప్రదేశాలను కుక్కలు లేని ప్రాంతం (ఐశీస్త్ర ఖీతీవవ)గా మార్చాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది.

# జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

మొదటి పేజీ తరువాయి

అమరావతి : రాజధానిపై జగన్? చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ గట్టి కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి ధ్వజమెత్తారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతి రాజధాని అని జగన్? స్వయంగా ఒప్పుకున్నారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారని దుయ్యబట్టారు. వైస్సార్సీపీ హయాంలో కాంట్రాక్టర్లకూ డబ్బులు ఇవ్వలేదని తాము రాగానే రాజధాని పునర్నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. అమరావతిపై జగన్ విష ప్రచారం : జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. అమరావతిపై అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజధాని అమరావతిపై జగన్ చేసిన ఆరోపణలను మంత్రి నారాయణ ఖండించారు. నదీ గర్భంలో నిర్మాణాలు చేస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కోర్టుల్లో కేసులు వేయిస్తున్నారని, అక్కడ ఎలాంటి పరిస్థితుల్లో కూడా నిర్మాణాలు జరగవని స్పష్టం చేశారు. నేతలు పూర్తిగా అవగాహన చేసుకుని మాట్లాడాలని సూచించారు. రాజధాని అమరావతిపై జగన్ విష ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



'అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి - మిడి మిడి జ్ఞానంతో మాట్లాడం తప్పు'

'అమరావతి మాస్టర్ ప్లాన్‌ను జగన్ అర్థం చేసుకుని స్పందించాలి. మిడి మిడి జ్ఞానంతో మాట్లాడటం తప్పు. రివర్‌బెడ్, రివర్ బేసిన్‌కు తేడా తెలుసుకోవాలి. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదు. రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారు. గంటల వ్యవధిలో వందల ఎకరాలు ప్రభుత్వానికి ఇచ్చారు. ఇది చూసి ఓర్వలేకే జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అమరావతి ముందుకెళ్లిపోతోందన్న అసూయతోనే అవాస్తవాలు మాట్లాడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాజధాని అమరావతి నిర్మాణం ఆగదు' - నారాయణ, మంత్రి జగన్? ఇలాగే వ్యవహరిస్తే 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయి : ఇలాగే వ్యవహరిస్తే ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడితే జగన్‌కు ప్రస్తుతం ఉన్న 11 సీట్లు సున్నాకు చేరుకుంటాయని ఎద్దేవా చేశారు. ఏ రాష్ట్రానికైనా ఒక రాజధాని ఉంటుందని, ప్రతి జిల్లాకు హెడ్ క్వార్టర్, కలెక్టర్ కార్యాలయం ఉంటాయని అన్నారు. రాజధానిలో మంత్రులు, కార్యదర్శులు, అధికారులు అందరూ ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిన్నరలో రాజధానిలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు పూర్తవుతాయని, మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. జగన్? అమరావతి విషయంలో మాట మార్చాడు : రాజధాని విషయంలో జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. సీఎం ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అంటున్నారని, అధికారం కోల్పోయాక జగన్ రాజధానిపై మాట మార్చారని అన్నారు. అమరావతిపై తప్పుగా అర్థం చేసుకున్నట్లు ఓడిన తర్వాత జగన్ అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ అమరావతి నదీగర్భంలో ఉందని మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

# ఎయిర్‌ఇండియాకు 8ఏళ్ల తర్వాత తొలి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్

మొదటి పేజీ తరువాయి

బోయింగ్ ఎవెరెట్ ఫ్యాక్టరీలో జనవరి 7న ఈ విమానానికి సంబంధించిన టైటిల్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియను ఎయిర్ ఇండియా పూర్తి చేసింది. అనంతరం డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తనిఖీలు పూర్తైన తర్వాత, ఈ విమానం రాబోయే కొద్ది రోజుల్లో భారత్‌కు చేరుకోనుంది. ఈ కొత్త డ్రీమ్‌లైనర్ విమానం త్రీ క్లాస్ సీటింగ్ ఏర్పాటుతో రూపొందించారు. ఇందులో ఎకానమీ క్లాస్, ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ సీట్లు ఉన్నాయి. ఆధునిక ఇంటీరియర్స్, మెరుగైన ప్రయాణ అనుభూతి, ఇంధన సామర్థ్యం వంటి లక్షణాలతో ఈ విమానం ఎయిర్ ఇండియా దీర్ఘదూర అంతర్జాతీయ సేవలను మరింత బలోపేతం చేయనుంది. లైన్‌ఫిట్ అంటే? ఒక నిర్దిష్ట ఎయిర్‌లైన్ అవసరాలకు అనుగుణంగా తయారీ దశలోనే డిజైన్, సీటింగ్, ఇతర సదుపాయాలను అమర్చడం. ఈ విధంగా తయారైన విమానాలను లైన్‌ఫిట్ విమానాలుగా పిలుస్తారు. ఎయిర్ ఇండియా చివరిసారిగా ఇలాంటి లైన్‌ఫిట్ డ్రీమ్‌లైనర్‌ను 2017 అక్టోబర్‌లో అప్పట్లో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సమయంలో పొందింది. అధికారుల వివరాల ప్రకారం, తాజా డ్రీమ్‌లైనర్ ఎయిర్ ఇండియాకు వచ్చిన తొలి వైడ్‌బాడీ విమానం. అలాగే, 2023లో బోయింగ్‌కు ఇచ్చిన 220 విమానాల ఆర్డర్‌లో ఇది 52వ డెలివరీగా నిలిచింది. అదే సమయంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఇప్పటికే 51 బోయింగ్ 737-8 న్యారోబాడీ విమానాలను అందుకుంది. ఇందులో డిసెంబర్ చివర్లో చేరిన తొలి లైన్‌ఫిట్ విమానం కూడా ఉంది.

### విమాన సర్వీసుల విస్తరణపై భారీ ప్రణాళికలు

టాటా గ్రూప్ 2022 జనవరిలో ఎయిర్ ఇండియాను స్వాధీనం చేసుకున్న తర్వాత, విమాన సర్వీసుల విస్తరణపై భారీ ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా ఎయిర్ ఇండియా 350 ఎయిర్‌బస్ విమానాలు, 220 బోయింగ్ విమానాలకు ఆర్డర్ ఇచ్చింది. ఎయిర్‌బస్ ఆర్డర్‌లో భాగంగా ఇప్పటికే ఆరు ఏ350 విమానాలు ఎయిర్ ఇండియా ఫ్లీట్‌లో చేరాయి.

### మొత్తం 300కుపైగా విమానాలు

ప్రస్తుతం ఎయిర్ ఇండియాకు ఇప్పటికే 26 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్లు, విలీనమైన విస్తారా నుంచి వచ్చిన ఆరు బోయింగ్ 787-9 విమానాలు ఉన్నాయి. తాజా డెలివరీతో డ్రీమ్‌లైనర్ ఫ్లీట్ మరింత బలపడనుంది. మొత్తం ఎయిర్ ఇండియా గ్రూప్ వద్ద ప్రస్తుతం 300కు




పైగా విమానాలు ఉన్నాయి. వీటిలో సుమారు 185 విమానాలు ఎయిర్ ఇండియాకు, మిగిలినవి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందినవిగా ఉన్నాయి.

2026 నాటికి మళ్లీ సేవల్లోకి!

ఇదిలా ఉండగా, పాత తరం డ్రీమ్‌లైనర్ విమానాలకు కూడా ఎయిర్ ఇండియా మెరుగుదలలు చేపడుతోంది. రిఫ్రెష్ చేసిన ఇంటీరియర్స్‌తో మరో డజను లెగసీ డ్రీమ్‌లైనర్ విమానాలు 2026 నాటికి మళ్లీ సేవల్లోకి రానున్నాయని అధికారులు తెలిపారు. ఈ పరిణామాలన్నీ ఎయిర్ ఇండియా గ్లోబల్ స్థాయిలో తిరిగి తన స్థానాన్ని బలోపేతం చేసుకునే దిశగా సాగుతున్న కీలక అడుగుగా నిపుణులు ఇప్పుడు భావిస్తున్నారు.

# నిధులు మళ్లించిన కేఆర్ఎమ్‌బీ.. చోద్యం చూస్తున్న ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి



ఉద్దేశపూర్వకంగానే టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను ఆలస్యం చేస్తూ.. కృష్ణా జలాలను ఏపీ అక్రమ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్, 2016లో జరిగిన కేఆర్ఎమ్‌బీ సమావేశ నిర్ణయం ప్రకారం తొలి దశలో 18 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయగా.. రెండో దశలో 9 చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందని.. అవి ఇప్పటివరకూ అమలు చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఖ=వీదీ నిర్ణయం ధిక్కరిస్తూ టెలిమెట్రీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటే ఏపీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు?.. ఎందుకు ఏపీ మీద ఒత్తిడి చేయకుండా మౌనంగా ఉన్నట్లు? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన ఖ=వీదీ.. రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రిల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప రెండేళ్ల నుంచి కేంద్రం చేసిందేమీ లేదంటూ హరీశ్ రావు ఈ సందర్భంగా పెదవి విరిచారు. సబ్ జ్యూడీస్ అని సాకులు చెప్పే కేంద్రానికి సుప్రీంకోర్టులో కేసు ఉన్నప్పటికీ కేసీఆర్ 18 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు లేదా? అంటూ సూటిగా ప్రశ్నించారు. పోలవరం-నల్లమల సాగర్ విషయంలో మొద్దు నిద్ర ప్రదర్శించినట్లుగానే, టెలిమెట్రీల ఏర్పాటు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని వ్యాఖ్యానించారు. రూ.4.18 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెంటనే రికవరి అయ్యేలా చేసి, టెలిమెట్రీల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# దేశాధినేతలనూ ఎత్తుకెళ్తున్న అమెరికా

రాత్రికి రాత్రి మనుషులు మాయం కావడం ఒకప్పుడు తెలంగాణ పల్లెల్లో సర్వ సాధారణ విషయం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని పోలీసులు రాత్రికి రాత్రే మనుషులను ఎత్తుకెళ్లేవాళ్లు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని చట్టబద్ధమైన పోలీసులు చట్ట వ్యతిరేకంగా ఎత్తుకెళ్తే విచిత్రంగా అనిపించేది. ఒక్క తెలంగాణ అనే కాదు అన్ని రాష్ట్రాల్లో పోలీసులు ఇప్పుడు ఇలా మనుషులను ఎత్తుకెళ్లడం మాములు విషయంగా మారింది. వెనిజులా అధ్యక్షుడు, వారి భార్యను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకు వారి సైన్యం ఇలా ఎత్తుకెళ్లడం ఈ కాలం నాటి వింతే. సార్వభౌమత్వం కలిగిన ఒక దేశాధ్యక్షుడిని మరో దేశాధ్యక్షుడు ఇలా ఎత్తుకెళ్లడం నాగరిక ప్రపంచంలో అరుదు. 'కర్ర ఉన్నవాడిదే బర్రె' అని అమెరికా పాలకులు నిరూపిస్తున్నారు. నోబెల్ శాంతి కోసం తనకన్నా మించిన వారు లేరని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించుకున్నారు. నోబెల్‌కు అర్హత ఉందని చెప్పుకొన్న పాలకుడు అచ్చం బందిపోటు దాడిలా ఒక దేశంపై బలగాలతో విరుచుకుపడి ఏకంగా ఆ దేశ అధ్యక్షుడిని, అతని భార్యను అమానుషంగా తమ దేశానికి ఎత్తుకువెళ్లాడు. వెనిజులా అధ్యక్షుడు భారీ ఎత్తున ప్రమాదకర మాదక ద్రవ్యాలను అమెరికాకు చేరవేస్తున్నారనేది అమెరికా ఆరోపణ. ఈ ఆరోపణల్లో నిజానిజాలు అమెరికాకే తెలియాలి. ఒకవేళ నిజమనుకున్నా తమ దేశంలోకి మాదక ద్రవ్యాలు రాకుండా అమెరికా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవచ్చు. దేశంలోకి మాదక ద్రవ్యాలు తీసుకువస్తున్న వారిని కఠినంగా శిక్షంచి అడ్డుకట్ట వేయవ చ్చు. అంతేకానీ, ఒక దేశాధ్యక్షుడిని ఏ విధంగా కిడ్నప్ చేస్తారు. మాది శక్తివంతమైన దేశం కాబట్టి ప్రపంచం లో ఎక్కడైనా ఏమైనా చేస్తామని బెదిరించడమే. ఒకరకంగా ఇది ఇస్లామిక్ టెర్రరిజం లాంటిదే. తమకు నచ్చకపోతే ప్రపంచంలో ఎక్కడైనా విధ్వంసం సృష్టిస్తామనే టెర్రరిస్టుల ప్రకటనకు, అమెరికా వ్యవహార తేడా లేదు. ప్రపంచంలో అత్యధికంగా క్రూడాయిల్ నిల్వలు ఉన్న దేశం వెనిజులా. సాధారణంగా క్రూడాయిల్ ఉన్న దేశాలు అంటే సౌదీ అరేబియా పేరు మొదట గుర్తుకువస్తుంది. కానీ, సౌదీ అరేబియా కన్నా వెనిజులా దేశంలోనే క్రూడాయిల్ నిల్వలు ఎక్కువ. వెనిజులాలో 3003 బిలియన్ బారెల్స్ క్రూడాయిల్ నిల్వలున్నాయి. ఇది ప్రపంచం మొత్తం క్రూడాయిల్ నిల్వల్లో 17 శాతంపైనే. సౌదీ అరేబియాలో 267 బిలియన్ బారెల్స్, ఇరాన్‌లో 267 బిలియన్ బారెల్స్, కెనడాలో 163, ఇరాక్‌లో 145 బిలియన్ బారెల్స్ క్రూడాయిల్ నిల్వలున్నాయి. వెనిజులాపై అమెరికా కన్ను పడటానికి ఆ దేశంలోని క్రూడాయిల్ నిల్వలే ప్రధాన కారణం. ఇరాక్ జీవాయుధాలు కలిగి ఉన్నదని, వీటివల్ల ప్రపంచానికి ముప్పు అని అమెరికా ప్రకటించి ఇరాక్‌పై దాడిచేసి నేలమాళిగలో దాగిన సద్దాం హుస్సేన్‌ను అమెరికా సైన్యం పట్టుకొని హత్య చేసింది. ఆ తర్వాత ఇరాక్‌లో జీవాయుధాలు దొరికాయా? అంటే ఏమీ దొరకలేదు. ఒకవేళ నిజంగానే అమెరికాను భయపెట్టే స్థాయిలో సద్దాం హుస్సేన్ తమ దేశంలో జీవాయుధాలు పెట్టుకొని ఉంటే అమెరికా తమ దేశంపై దాడి చేసినప్పుడు



నేలమాళిగలో ఎం దుకు దాగుంటాడు. అమెరికాపై ఆ జీవాయుధాలు ప్రయోగించేవాడు కదా? ఆయిల్‌పై పెత్తనం కోసం ఇరాక్‌పై దాడి చేసేందుకు జీవాయుధాలు అనేది ఒక సాకు మాత్రమే. ఇప్పు డు వెనిజులాపైనా కుంటిసాకులే చెప్తున్నారు. ప్రపంచంలో మరో దేశం ఇలా చేయలేదు, మేం కాబట్టి చేశాం అని ట్రంప్ తన చర్యను సమర్థించుకుంటున్నారు. ప్రస్తుతానికి వెనిజులాను అమెరికానే పాలిస్తుందని, ఆ దేశంలోని చమురు వ్యాపారాన్ని అమెరికా కంపెనీలు నిర్వహిస్తాయని ట్రంప్ ప్రకటించారు. క్రూడాయిల్ కోసమే ఈ దాడులని ట్రంప్ చెప్పకనే చెప్పారు. క్రూడాయిల్ నిల్వలు భారీగా ఉన్న అన్ని దేశాలపై అమెరికా ఏదో రకంగా పెత్తనం చెలాయిస్తున్నది. తమ మాట వినకపోతే ఆ దేశ పాలకులను కిడ్నాప్ చేస్తారు, ఆ దేశాన్ని అస్తవ్యస్తం చేయడానికి అమెరికా ఏ మాత్రం వెనుకాడదు. అలా అని క్రూడాయిల్ ఉన్న ఇస్లామిక్ దేశాలన్నీ గొప్ప ప్రజాస్వామిక దేశాలు, అమెరికా మాత్రమే రౌడీ పాలకుల దేశమని చెప్పలేం. అశ్వ బలమే ప్రధాన బలంగా ఉన్న కాలంలో ఇండియాతో సహా అనేక దేశాలపై ముస్లిం పాలకులు దాడులు చేసి, సంపద దోచుకోవడంతో పాటు అధికార బలంతో బలవంతంగా మత మార్పిడి చేశారు. చివరికి టెర్రరిజం ద్వారా ప్రపంచంపై పెత్తనానికి ఇస్లామిక్ సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. దీనిలో ఎక్కువగా నష్టపోయింది ఇండియానే. అప్పటివరకు టెర్రరిజంను ఇండియా సమస్యగా చూశారు. ట్విన్ టవర్స్‌పై విమాన దాడి తర్వాత టెర్రరిజాన్ని ప్రపంచ సమస్యగా చూస్తున్నారు. అశ్వాల స్థానంలో ఆయుధాలు వచ్చినప్పుడు ఆయుధ సంపద ఉన్న దేశాలది పైచేయి అయింది. తన ఆయుధ సంపద ద్వారా అమెరికా ప్రపంచం మీద ఆధిపత్యం చెలాయిస్తున్నది. అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్య సమితి నియమ నిబంధనలు టెర్రరిస్టులు పట్టించుకోరు, అమెరికా పట్టించుకోదు. వెనిజులాపై అమెరికా దాడిచేసి ఆ దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేయడంపై రష్యా, చైనా వంటి దేశాలు ఖండించాయి. ఇండియా మౌనంగానే ఉంది. ఇప్పుడు ప్రపంచంలో అన్ని దేశాలు తమ ప్రయోజనం తాము చేసుకుంటున్నాయి. ఒకప్పుడు హైదరాబాద్ మహా నగరాన్ని నలుగురైదుగురు పేరు మోసిన రౌడీలు అనధికారికంగా పాలించేవారు. సాధారణ పౌరులకు తమ కుటుంబ సమస్యలు తమకుంటాయి. మనకెందుకులే అని మౌనంగా ఉంటారు. ఈ మౌనం వల్లనే రౌడీల హవా సాగేది. బస్తీల్లో రౌడీలకు భయపడినట్టుగా ఇప్పుడు అమెరికా దాదాగిరి విషయంలో మనకెందుకు అని అన్ని దేశాలు తమ ప్రయోజనాలు తాము చూసుకుంటున్నాయి. నూతన సంవత్సరంలో పరిణామాలు చూస్తుంటే మరింత ప్రమాదం వైపు ప్రపంచం పయనిస్తున్నదనిపిస్తున్నది. అన్నీ మంచి శకునములు అనిపించడంతో కొత్త సంవత్సరం మొదటి రోజు అన్ని దేశాల స్టాక్ మార్కెట్ ఇండెక్స్‌లు దూసుకువెళ్లాయి. మన నిఫ్టీ ఏకంగా కొత్త రికార్డు సృష్టించింది. వెనిజులా ఉదంతంతో పరిణామాలు తారుమారు అయాయి

# సిద్ధులూరులో పారిశుద్ధ్య పనులు వేగవంతం

పిచ్చి మొక్కలను జెసిపితో తొలగింపు

గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి, అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

సిద్దులూరు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సిద్దులూరు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్ అన్నారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూరు గ్రామ సర్పంచ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. గ్రామంలో పారిశుధ్య పనులు వేగవంతంగా చేస్తున్నామని అన్నారు. రోడ్డుకిరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను జెసిపి సహాయంతో తొలగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పెద్దలతో చర్చించి గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఓపెన్ సైడ్ డ్రైనేజ్ లో పేరుకుపోయిన చెత్తను గ్రామపంచాయతీ కార్మికులతో తొలగించి శుభ్రం చేయించామని అన్నారు. అవసరమైనచోట రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లను వేస్తామని అన్నారు. గ్రామంలో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలోని ప్రజలందరం సమిష్టి కృషితో సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# సాయి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం

ఎస్ వి హై స్కూల్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :-** కొమరం భీం జిల్లా రెబ్బెనలోని సాయి విద్యాలయం ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా బాలికలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు అనంతరం సంక్రాంతి పండుగ సంస్కృతి సాంప్రదాయాలను కనులకు కట్టినట్టుగా భోగి మంటలను పెట్టారు ముగ్గులకు జడ్జిలుగా రెబ్బెన ఉపసర్పంచ్ వరలక్ష్మ బిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొందరపు శంకరమ్మ బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పద్మ బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణ కుమారి మల్లికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేసరి కిషన్ గౌడ్ జడ్జిమెంట్ ఇచ్చారు అనంతరం విద్యార్థులు గాలిపటాలను ఎగురవేశారు అనంతరం ప్రతిమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకున్న అవిశాసురేష్ సాగరిక గాయత్రి మేహత లకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా రెబ్బెన ఉప సర్పంచ్ వరలక్ష్మ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్ మాట్లాడుతూ సాయి విద్యాలయం పాఠశాల 29 సంవత్సరాలు నుండి అత్యుత్తమైన విద్యను అందిస్తూ సమాజానికి దేశానికి ఎంతోమంది మేధావులను అందించిన ఘనత ఆ పాఠశాలకు ఉన్నదని వారు అన్నారు డాక్టర్లు ఇంజనీర్లు టీచర్లు పోలీసు డిపార్ట్మెంట్లో ఎంతోమంది సేవ చేస్తున్నారని కొనియాడారు అదేవిధంగా ప్రస్తుతం ఉన్న జనరేషన్ కి అనుకూలంగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యను అందించడానికి కేరళ టీచర్లతో ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుప్పా నాయక్ పాఠశాల ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్ మాజీ ఎంపీటీసీ సురేందర్ రాజ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రం తిరుపతి యూత్ కాంగ్రెస్ నాయకులు క్రాంతి కుమార్ లు ఉన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్కు డాక్టరేట్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న ఇట్నూరి శారద ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డిజైన్ సింథసిస్ అండ్ కంప్యుటేషనల్ స్టడీస్ ఆఫ్ ఇండోల్-ఆంటి క్యాన్సర్ ఏజెంట్స్ అంశంపై పరిశోధన పూర్తి చేసి పీహెచ్ పట్టా పొందారు. అసోసియేట్ ప్రొఫెసర్ కె ప్రేమలత పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది ఈ సందర్భంగా డా శారదను కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీదేవి అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. డి. లక్ష్మనరసింహం అకాడమిక్ కోఆర్డినేటర్ డి జనార్ధన్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన తాడెం రవి అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ గురువారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.వారితోపాటు వార్డు సభ్యులు చిన్నబోయిన మల్లేష్,మ్యాకల శ్రీనివాస్,తాడురీ లక్ష్మణ్,కొండనోళ్ల కర్ణాకర్,రాజు,కుమ్మరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల బస్టాండ్ వద్ద హైడ్రామా..!

పాదచారుల రక్షణ కంచె తొలగింపు

వృద్ధురాలి మృతి తర్వాత ఏర్పాటు చేసినా నిలవని వైనం

ఓటు బ్యాంకు రాజకీయాలపై మండిపడుతున్న స్థానికులు

ప్రశ్నించిన జర్నలిస్టులపై ఎమ్మెల్యే చిందులు



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో రాజకీయ ప్రయోజనాలు సామాన్యుల ప్రాణాల కంటే మిన్నగా మారాయి. గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ప్రాణం పోయిన తర్వాత మేల్కొన్న యంత్రాంగం, ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఏర్పాటు చేసిన రక్షణ కంచెను ఎమ్మెల్యే ఆదేశాలతో అర్ధాంతరంగా తొలగించడం ఇప్పుడు పట్టణంలో పెను చర్చకు దారితీసింది.

**ఘటన నేపథ్యం..**

గత నెల 31వ తేదీన బస్టాండ్ సమీపంలో రోడ్డు దాటుతున్న తోట రాధమ్మ అనే వృద్ధురాలు ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో ఉలిక్కిపడ్డ మున్సిపల్, పోలీస్, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో కీలక అడుగు వేశారు. చిరు వ్యాపారాలు రోడ్డును ఆక్రమించడం, పాదచారులకు నడిచే దారి లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గుర్తించిన అధికారులు.. ఆక్రమణలను తొలగించి, తిరిగి ఆక్రమించకుండా ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. దీనివల్ల ట్రాఫిక్ క్రమబద్ధీకరణ జరగడమే కాకుండా, ప్రయాణికులకు ఒక భరోసా లభించింది. అయితే, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న కొందరి విన్నపంతో ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. కంచె వల్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయనే నెపంతో, దానిని తొలగించాలని అధికారులకు 'గ్రీన్ సిగ్నల్' ఇచ్చారు. ప్రజాప్రతినిధి ఆదేశాలతో చేసేదేమీ లేక ఆర్టీసీ అధికారులు అప్పటికప్పుడు ఆ కంచెను తొలగించడం గమనార్హం.

**పట్టణ ప్రజల ఆగ్రహం**

కేవలం ముగ్గురు ఫుట్‌పాత్ వ్యాపారుల ప్రయోజనాల కోసం వేలాది మంది ప్రయాణికుల ప్రాణాలను గాలికి వదిలేస్తారా? అని పట్టణ ప్రజలు ఎమ్మెల్యే తీరును నిలదీస్తున్నారు. "అధికారులు ఎంతో ఆలోచించి తీసుకున్న నిర్ణయాన్ని రాజకీయాల కోసం తుంగలో తొక్కడం దుర్మార్గం" అని స్థానికులు విమర్శిస్తున్నారు. మళ్లీ పాత పరిస్థితులే పునరావృతమై, ఆక్రమణల వల్ల మరో ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు."ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఎమ్మెల్యే సామాన్యుడి భద్రతను బలిపీఠం ఎక్కించడం పట్ల పరకాలలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది."

**మీడియాపై ఎమ్మెల్యే చిందులు**

పరకాల బస్టాండ్ వద్ద ఆక్రమణల తొలగింపును పరిశీలించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అధికారులతో కలిసి గురువారం బస్టాండుకు వచ్చారు. ఈ క్రమంలో స్థానిక జర్నలిస్టులు ట్రాఫిక్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేయగా.. ఆయన దురుసు మాటలతో చిందులు వేశారు. "జర్నలిస్టులు అయితే ఏంటి..? ఎవరికి వకాల్తా పుచ్చుకుని మాట్లాడుతున్నారు?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పక్షన మాట్లాడుతున్నామని చెప్పే ప్రయత్నం చేసినా వినకుండా ఎమ్మెల్యే ఆగ్రహంతో ఊగిపోవడం అక్కడి వారిని విస్మయానికి గురిచేసింది.

# పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి








బస్టాండ్ పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో లోని చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** గురువారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ టీ సి బస్టాండ్ చుట్టు పరిసరాల ప్రాంతాలను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో లోని చిరు వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.చిరు వ్యాపారం చేసుకునే వారికి వారి యొక్క జీవనదారం కోల్పోకుండా ప్రత్యామ్నాయంగా స్థలం ఏర్పాటుకు త్వరితగతిన కేటాయించాలని అధికారులను ఆదేశించారు.అలాగే బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, మోడల్ బస్టాండ్ ఏర్పాటుకు చిరు వ్యాపారస్థులు సహకరించాలని అన్నారు.పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి,ప్రజల సహకారంతోనే పరకాల పట్టణ అభివృద్ధి సాధ్యం,గత పాలకుల వైఖరి వల్ల నిరాధారణకు గురైంది అన్నారు.

# సీఎం పర్యటన... భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మిగిలిన పనులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశం





**అక్షరవిజేత మామడ:** మండలం లోని పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న సదర్మాట్ బ్యారేజీకి సంబంధించిన మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ సదర్మాట్ బ్యారేజీని పరిశీలించారు. త్వరలో బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యారేజీ ఆయకట్టు మీద రహదారి పనులు పూర్తి చేయాలని తెలిపారు. బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తయిందని, మిగిలి ఉన్న పనులను కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ఈ పరిశీలనలో అదనపు ఎస్పీ సాయి కిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, నీటిపారుదల శాఖ అధికారులు, తహసిల్దార్ శ్రీనివాస్, సిఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై అశోక్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర సేంద్రియ సాగు క్షేత్రాన్ని సందర్శించిన రైతులు





**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజున రైతుల బృందం నడిగూడెం మండలం సిరిపురం గ్రామంలో సమగ్ర సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై క్షేత్ర సందర్శన చేపట్టింది. ఈ విషయాన్ని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎ. కిరణ్ తెలిపారు. రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ ఆర్థిక సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. సిరిపురం గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు వశీకర్ల శేషు కుమార్ తన 1.5 ఎకరాల భూమిలో సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ, ఉద్యాన పంటలు, గొర్రెలు, నాటు కోళ్ల పెంపకం, గడ్డిజాతి పంటలు, పండ్ల తోటలతో సమగ్ర సేంద్రియ వ్యవసాయ విధానాలను పాటిస్తూ ఆదాయం ఎలా పెంచుకోవచ్చో రైతులకు వివరించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం మృత్తిక శాస్త్రవేత్త ఎ. కిరణ్ జీవామృతం, ఘన జీవామృతం, వ్యర్థ పదార్థాల కుళ్ళింపు ద్రావణం, కీటక నియంత్రణకు ఉపయోగించే సేంద్రియ ఎరువుల తయారీ విధానాలను ప్రాయోగికంగా చూపించి అవగాహన కల్పించారు. వీటి వినియోగంతో పెట్టుబడులు తగ్గి భూసారం పెరుగుతుందని తెలిపారు. అలాగే అగ్నాస్త్రం, దశపర్ణి కషాయం, నీమాస్త్రం వంటి సేంద్రియ కషాయాల తయారీ విధానాలను వివరించి, వాటి ద్వారా చీడపీడలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎ. కిరణ్, పి. అక్షత్ సాయి, అభ్యుదయ సేంద్రియ రైతు వశీకర్ల శేషు కుమార్, సిరి ఫౌండేషన్ చైర్మన్ ఎం. గోపయ్యతో పాటు 45 మంది రైతులు పాల్గొన్నారు

# బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించాలి



సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్

**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట జిల్లా :** సూర్యాపేట డిపో నుంచి గరిడేపల్లి మీదుగా అప్పిరెడ్డిగూడెం, సుభాష్ నగర్, లక్ష్మపురం, సర్వారం, లింగగిరి మీదుగా మఠంపల్లికి రాత్రి ప్రత్యామ్నాయ సర్వీసుగా నడిచే బస్సును వెంటనే పునరుద్ధరించాలని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. ఈ బస్సు రాత్రి మఠంపల్లిలో నిలిచి, తెల్లవారుజామున 6 గంటలకు బయలుదేరి గడ్డిపల్లి మోడల్ పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడేదని తెలిపారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ఈ బస్సు సర్వీసు నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గురువారం సూర్యాపేటలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఆర్టీసీ జనరల్ అధికారి వెంకటేశ్వర్లకు వినతిపత్రం సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా గ్రామాల గుండా రోజూ ప్రయాణించే ప్రయాణికులు, విద్యార్థులు, వివిధ పనుల కోసం సూర్యాపేట కలెక్టరేట్‌కు వెళ్లే ప్రజలు, పట్టణానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా గరిడేపల్లి నుంచి గడ్డిపల్లి మోడల్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు బస్సు సర్వీసు లేకపోవడంతో సుమారు 11 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తోందని, మార్గమధ్యంలో కోతుల దాడులతో పలువురు విద్యార్థులు గాయాలపాలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే ఈ మార్గంలో బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, గ్రామ పాఠశాలల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వీరబోయిన రవి, కార్మిక సంఘం జిల్లా నాయకుడు నీలా రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నిలయ బిల్డింగ్ ప్లానర్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆద్వర్యంలో శ్రీ నిలయ బిల్డింగ్ ప్లానర్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కప్పల లక్ష్మయ్య, కప్పరి చందు, మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెనమోని శంకర్, ఇబ్రహీంపట్నం మాజీ కౌన్సిల్ ఇందిరాల రమేష్, కప్పరి రాజు, శ్రీ నిలయ బిల్డింగ్ ప్లానర్ ఇంజినీరు చెనమోని రాఘవేందర్, చెనమోని శివ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

పెద్ద శంకరంపేట్ ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** చైనా మంజా విక్రయం, వినియోగం పూర్తిగా నిషేధించబడిన నేపథ్యంలో పెద్ద శంకరంపేట్ మండలంలో ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం షాపులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గాలిపటాలు, విక్రయించే దుకాణాలతో పాటు ఇతర వాణిజ్య కేంద్రాలను పరిశీలించారు. నిషేధిత చైనా మంజాను విక్రయించినా లేదా నిల్వ ఉంచినట్లు గుర్తిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలుతీసుకుంటామని ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి హెచ్చరించారు. చైనా మంజా వలన పక్షులు, జంతువులు, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని, ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో నిషేధం విధించిందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని స్పష్టం చేశారు.చైనా మంజా విక్రయాలపై ఎవరైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ తనకి లో పెద్ద శంకరంపేట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం







( ఎస్ వి )హై స్కూల్లో

ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ...

**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** సంక్రాంతి పండుగ సంబరాలను ముందస్తుగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలోని సాయి విద్యాలయం ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా బాలికలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు అనంతరం సంక్రాంతి పండుగ సంస్కృతి సాంప్రదాయాలను కనులకు కట్టినట్టుగా భోగి మంటలను పెట్టారు. ముగ్గులకు జడ్జిలుగా రెబ్బెన ఉపసర్పంచ్ వరలక్ష్మి, బిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొందరపు శంకరమ్మ, బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పద్మ, బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణ కుమారి మల్లికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేసరి కిషన్ గౌడ్ జడ్జిమెంట్ ఇచ్చారు. అనంతరం విద్యార్థులు గాలిపటాలను ఎగురవేశారు అనంతరం ప్రతిమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకున్న అవిశాసురేష్ , సాగరిక, గాయత్రి మేహాత లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రెబ్బెన ఉప సర్పంచ్ వరలక్ష్మ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్ మాట్లాడుతూ సాయి విద్యాలయం పాఠశాల 29 సంవత్సరాలు నుండి అత్యుత్తమైన విద్యను అందిస్తూ, సమాజానికి దేశానికి ఎంతోమంది మేధావులను అందించిన ఘనత ఆ పాఠశాలకు ఉన్నదని వారు అన్నారు. డాక్టర్లు ,ఇంజనీర్లు, టీచర్లు, పోలీసు డిపార్ట్మెంట్లో ఎంతోమంది సేవ చేస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న జనరేషన్ కి అనుకూలంగా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యను అందించడానికి కేరళ టీచర్లతో ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుప్పా నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్ , మాజీ ఎంపీటీసీ సురేందర్ రాజ్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రం తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు క్రాంతి కుమార్ లు ఉన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి!...

# జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**అక్షరవిజేత మామడ:** గురువారం సాయంత్రం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6652 మంది ప్రథమ సంవత్సర, 6473 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13125 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్టుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరశురాం, డీఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భార్య పిల్లలను రోడ్డుపాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విలేకరుల సమావేశంలో

షేక్ కరీమున్నీసా




**అక్షర విజేత ఖమ్మం:-** వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మొదటి భార్య పిల్లలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ రోడ్డుపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం శ్రీనివాస్ నగర్ కు చెందిన షేక్ కరిమున్నీసా ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. షేక్ ఇబ్రహీంతో తనకు 30 ఏళ్ల క్రితం వివాహం జరిగిందని, తనకు పెళ్లీడుకొచ్చిన కొడుకు కూతురు ఉన్నారని, తన భర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మరోసారి కాపురం పెట్టారని, తమను తమ పిల్లలను పట్టించుకోవడంలేదని ఆవేదన వెల్లబుచ్చారు, తమకు పెళ్లయిన నాటి నుంచి శ్రీనివాస్ నగర్ లోనే ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నామని , తాము నివాసం ఉంటున్న గృహానికి కొంతకాలం వృద్ధుల వచ్చి బలవంతంగా తమ సామాన్లను రోడ్డుపై వేసి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. తన భర్తకు వారసత్వంగా చెందిన ఇంట్లో 30 ఏళ్లగా ఇదే ఇంట్లో నివాసం ఉంటున్నామని, తన భర్త వేరే మహిళతో కాపురం ఉంటున్న తరుణంలో తమను ఎక్కడ ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. సిటిజన్ యాక్ట్ లో తన మామ ఫిర్యాదు చేసి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, తమ్ము నివాసం ఉంటున్న ఇంటిని తమ పిల్లలకు చెందకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీసులకు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందని కన్నీటి పర్యంతం అయ్యారు. నన్ను నా పిల్లలను రోడ్డుపాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఇతర అధికారులను వేడుకున్నారు.

# కులాలు, వర్గాల కతీతంగా మత్స్యశాఖ సహకార సంఘం అభివృద్ధి చెందాలి



నూతన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో

మేకల మల్లి బాబు యాదవ్ దనియాకుల హనుమంతరావు









**అక్షర విజేత కామేపల్లి:** రాజకీయాలు కులాలు వర్గాలకతీతంగా గిరిజనులు గిరిజనేతరులు ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి ఆర్థికంగా బలోపేతం కావాలని మాజీ జెడ్పిటిసి, మాజీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని కొండాయిగూడెం మత్స్య శాఖ సహకార సంఘంలో నూతనంగా గిరిజనులు సభ్యత్వం తీసుకున్నారు. ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. తదనంతరం మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు తో పాటు పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం మత్స్యశాఖ సంఘంలో 207మంది గిరిజనులను సభ్యులుగా చేర్పించడం జరిగిందని, వారంతా ఐటీడీఏ, మత్స్య శాఖ ద్వారా చేపల పట్టడం వల విసరడం మార్కెటింగ్ చేయడం లాంటి వాటిని నేర్చుకోవడం జరిగిందని, ఆదేవిధంగా ప్రతి సంవత్సరం చెరువులో చేప పిల్లల పోసి పెంచుకోవాలని, దీనికోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అనేక రాయితీలు, భీమా సౌకర్యం, కల్పించిందని, కులాలు, తెగలు, భేదాభిప్రాయాలు లేకుండా సంఘం సభ్యులంతా ఒక కుటుంబం లాగా ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని శ్రీను, సంఘం ప్రధాన కార్యదర్శి బండి నాగేశ్వరరావు, డైరెక్టర్లు అయితనబోయిన వీరభద్రం, తురక భిక్షం, చల్ల పెద్ద నాగయ్య, చల్ల నరసింహారావు బండి బేగయ్య, చల్ల మల్లయ్య బానోతు లక్ష్మ, ధరావత్ లాలు అయితనబోయిన విఠల్ రావు, శీలం పుల్లయ్య, అక్కెంపూడి వెంకటేశ్వర్లు అయితనబోయిన నాగేశ్వరరావు ధర్మ సోత్ కిషన్, ధర్మ సోత్ నాగేశ్వరరావు, భానోత్ వీరన్న బానోతు కిషన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితే విజయం మనదే

ఎంపీ రఘునందన్ రావు



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** మున్సిపల్ ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడితే బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం నర్సాపూర్ లో బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మురళీధర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నర్సాపూర్ మున్సిపల్ సన్నాక సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సైనికుల్లా కష్టపడి పని చేయాలని సూచించారు. ప్రజలు అందర్నీ గమనిస్తున్నారని మున్సిపల్ ఎలక్షన్ కాకుండా రాబోయే ఎన్నికలకు కూడా బిజెపి పాగా వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ నర్సింహా రెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ సంఘసాని సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ గోద రాజేందర్, మాజీ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి,మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రమణ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, జిల్లా కార్యదర్శి అంజనేయులు గౌడ్, పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, మండల అధ్యక్షుడు నాగేష్, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, నర్సాపూర్ పట్టణ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బూత్ అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలోనే బోయిన్పల్లి సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

కమిషనర్‌కు కార్పొరేటర్ల వినతి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఇటీవల ప్రభుత్వం చేపట్టిన జీహెచ్ఎంసీ డివిజన్ వార్డుల పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన బోయిన్పల్లి సర్కిల్ కార్యాలయాన్ని ఓల్డ్ బోయిన్పల్లిలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ఓల్డ్ బోయిన్పల్లి ప్రాంతం జనసాంద్రత ఎక్కువగా ఉండటంతో పాటు, పౌరసేవల నిర్వహణకు సర్కిల్ కార్యాలయం అక్కడే ఉంటే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని వివరించారు. అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల అమలులో వేగం పెరుగుతుందని పేర్కొన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని మల్కాజ్గిరి జోనల్ కమిషనర్‌కు ఇందుకు చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో స్థానిక ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సేవ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన గంగమొల్ల వద్ద నర్సింలు(60) అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సేవా ఫౌండేషన్ తరుపున తాండ బాలకృష్ణ గౌడ్ గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సేవా ఫౌండేషన్ 24వ. కార్యక్రమం కావడంతో సామాజిక వివిధ కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న బాలకృష్ణ గౌడ్ బీద కుటుంబాలకు సేవా కార్యక్రమంలో అండగా ఉంటారని తెలిపారు .ఈ కార్యక్రమంలో దొడ్డచారి,రుద్రారం భాస్కర్,కాశీదాసు, కొత్తల రాజు, కుమ్మరి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం

క్రీడలతో మానసికంగా, శారీరకంగా దృఢత్వం పెరుగుతుందని కోదాడ ఉప పోలీసు అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.





**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గురువారం గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో పొనుగోడు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, స్నేహపూర్వక వాతావరణంలో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు అధికారి చలికంటి నరేష్, గ్రామ సర్పంచ్ కటకం వేణు, ఉప సర్పంచ్ జోగు అంజిరెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు కటకం ఆశ రమేష్, మాజీ సర్పంచ్ జోగు సరోజనమ్మతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు. పొనుగోడు గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కోదాడ ఉప పోలీసు అధికారి శ్రీనివాస్ రెడ్డి

# సర్వారం పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ



**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుమ్మడెల్లి అంజయ్య రూ. 20,000 విలువైన మైక్ సెట్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు మాట్లాడుతూ పాఠశాల కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ మైక్ సెట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దాత గుమ్మడెల్లి అంజయ్యకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత గుమ్మడెల్లి అంజయ్యతో పాటు గుమ్మడెల్లి వెంకన్న, గ్రామ సర్పంచ్ చింతకాయల విజయ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కందుల వెంకట్ నాగిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సిద్ధం త్రివేణి, ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, గోవిందు, సైదులు, అంగన్వాడీ ఉపాధ్యాయిని వంశీ ప్రియ, గ్రామస్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాజేశ్వర్‌కు ఘన సన్మానం



**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాజేశ్వర్‌ను ఎమ్మార్వో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ సన్మానం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ, రాజేశ్వర్ సేవలు కార్యాలయ పనుల నిర్వహణలో కీలకంగా ఉండటంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రశంసించారు.కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో మదర్ కమిటీ సమావేశం...



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని నారాయణపూర్ గ్రామంలో అంగన్వాడి సెంటర్ 3 లో మదర్ కమిటీ సమావేశము గురువారం రోజునిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని గ్రామ పెద్దలు మాదాసు రవీందర్ మాట్లాడుతూ మదర్ కమిటీ సమావేశం గురించి మాట్లాడుతూ క్షుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ నంది జగదీష్ ,గ్రామ సంఘం అధ్యక్షులు రంగు జయ ,వివో ఏ శంకర్, గ్రామ ప్రజలు,పిల్లలు, అంగన్వాడి టీచర్ పోసు, ఆయా సరస్వతి పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కొండాపూర్ గ్రామ అంగన్వాడి విద్యార్థులకు యూనిఫార్ముల పంపిణీ



**అక్షర విజేత:** తుర్కపల్లి కొండాపూర్ అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం అందించిన విద్యార్థుల యూనిఫార్మ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి శివరాత్రి లావణ్య జహంగీర్, ఉపసర్పంచ్ శ్రీ గోనె జహంగీర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్ శ్రీమతి కొన్నే పద్మ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది.సర్పంచ్ లావణ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షమానికి అంగన్వాడి స్థాయిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పిల్లలు శుభ్రమైన దుస్తులు ధరించి పాఠశాలకు హాజరైతే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తూటీ సుమలత మహేష్, లింగాల సత్యం, బండారి స్వప్న కుమార్, గోధుమకుంట మధు, కొండ పద్మ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పిల్లలను ప్రోత్సహించడంతో ఆనంద వాతావరణం నెలకొంది.

# జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం మార్వెట్ పల్లి గ్రామంలో గురువారం నాడు జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో. పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ వారి సహకారంతో ఉచిత పశువైద్య శిబిరాని గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ ప్రారంభించారు సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాన్ని పాడి రైతులకు గ్రామ ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు పెద్ద శంకరంపేట్ మండలం పశు వైద్యాధికారి నాగార్జున పాటిల్ కుమార్ మాట్లాడుతూ పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడి కట్టేలా చూసుకోవాలన్నారు లేగ దూడలకు నటల నివారణ ముందు తాగించుకోవాలి పాడి రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఎ ధర్మం చందర్ వి ఏ మోయిజ్, మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి, గోపాలమిత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టల మల్లేశం గౌడ్, గోపాల మిత్రులు పి.సతీష్ గౌడ్, పి. మహేష్ రెడ్డి, గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణ భూమి పూజ





**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలోని తలాండి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ నైతం మంగు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్థులకు మెరుగైన సేవలందించేందుకు, ప్రజా పాలనలో ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈ నూతన భవనం దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెంద్రపు కిరణ్, గ్రామ ప్రముఖులు పులి కొమురయ్య, ఎలుగతి వెంకటేశం పెట్టం శేఖర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ డిఇ





**అక్షరవిజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం శంశోద్దిన్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను గురువారం జిల్లా హౌసింగ్ డిఈ వసుధ పరిశీలించారు,అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శి ప్రియాంక డిఈ వసుధ ను,సిబ్బందిని సన్మానించారు.

# ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్‌లో విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. బోయిన్పల్లి విద్యుత్ శాఖ డీఈ గోపాల్ రావు నేతృత్వంలో మల్లికార్జున్ కాలనీ రోడ్ నెంబర్ఉ4, ఫ్రెండ్స్ కాలనీ ప్రాంతాల్లో అధికారులు పాదయాత్ర నిర్వహించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు విద్యుత్ పోల్స్ కొరత, కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మరియు డీఈ గోపాల్ రావు, వారం నుంచి పది రోజులలోపు అవసరమైన పోల్స్ ఏర్పాటు చేసి, బంచ్ కేబుల్ వేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ గోపాల్ రావు, ఏడీఈ హాక్, ఏఈ అఖిల్ గౌడ్ తదితర విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు రాములన్న, యాదగిరి, చంద్రం గౌడ్, రాజ్ కుమారి తదితరులు పాల్గొని తమ సమస్యలను తెలియజేశారు.

# ఏజెన్సీ ప్రాంత దళితులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

**రాబోయే ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో ఏజెన్సీలోని దళితులకు రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ కల్పించాలి.**

**తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ.**





**అక్షర విజేత ఖమ్మం:** ఏజెన్సీ జీవితంలో నివసిస్తున్న దళితులు వెనుక బడిన వర్గాలకు త్వరలో రాబోవు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయుటకు రాజ్యాంగబద్ధంగా దళితులకు రిజర్వేషన్లు అమలు చేయాలని దళిత రత్న అవార్డు గ్రహీత తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో టీఎంహెచ్డీ కార్యాలయంలో దుప్పెల్లి శ్రీను మాదిగ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొనిమాట్లాడుతుతూ,భారతదేశ స్వతంత్రం అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా కనిపించిన 15 శాతం రిజర్వేషన్లు ఏజెన్సీ ప్రాంతంలో అమలు జరగకపోవడం బాధాకరం అని ఆ ప్రాంతంలో నివసిస్తున్న దళితులకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో దళితులకు 15 శాతం రిజర్వేషన్ అమలకు నోచుకోక పోవడం వలన ఇంటి హక్కు భూమి హక్కు విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అమలు కాక తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితులు నష్టపోతున్నారని వాపోయారు.ఏజెన్సీ ప్రాంతంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి రాబోవు ఎం పి టి సి జెడ్పిటిసి ఎన్నికల్లో దళితులకు రిజర్వేషన్ కల్పించి పోటీ చేసే అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో దండోరా పడిశాల వెంకన్న మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీఎంహెచ్డీ నాయకులు కనకపుడి వీరస్వామి ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునగలేటి వీరస్వామి మాదిగ, టీఎంహెచ్డీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనగంటి శ్రీను మాదిగ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ యువజన నాయకులు వెంకట్రావు మాదిగ బహుజన కులాల జేఏసీ నాయకులు దళితరత్న రాయల శ్రీనివాస్ బొడ్డు వెంకయ్య బాబు మాదిగ, పిల్లిగుండ్ల ముత్తయ్య మాదిగ, జంగం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ





**అక్షర విజేత ఖమ్మం:-** బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం నాడు జిల్లాలో పర్యటించారు. అందులో భాగంగా పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం వాస్తవ్యులు, మాజీ జడ్పీటీసీ ఇంటూరి బేబి మాతృమూర్తి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ శేఖర్ అత్తయ్య నూకారపు వీరమ్మ పెద్దకర్మ కు హాజరై ఆమె చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళు లర్పించారు. అలానే వీరమ్మ భర్త రామనాథంను వారి కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నామ వెంట తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, కూసుమంచి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న, బెల్లం వేణుగోపాల్, వేముల వీరయ్య, జిల్లా నాయకులు, మల్లీడి వెంకన్న, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాదరావు, మాజీ జడ్పీటీసీ వై వరప్రసాద్, రామచంద్రనాయక్, నాయకులు మట్టా వెంకటేశ్వరావు, బాలాజీ, శ్రీను, ఊడుగు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. అంతకు ముందు ఖమ్మం కార్పొరేషన్ మూడవ పట్టణ వాస్తవ్యులు కాంపాటి రామచంద్రయ్య ఇటీవల పరమపదించారు కాగా నామ నాగేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి రామచంద్రయ్య చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. వారి కుమారులు కాంపాటి అనంతరామయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి శ్రీనివాసరావు, బాతురాజు కనకయ్య, వాకాదాని కోటేశ్వరరావు, పాల్వంచ రాజేష్, తాళ్లూరి హరీష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై ఎమ్మెల్యే రేవూరి వ్యాఖ్యలపై రాస్తారోకో..!



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్థానిక జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసనగా జర్నలిస్టులు రాస్తారోకో చేశారు. పరకాల బస్టాండ్ వద్ద ఆక్రమణల తొలగింపును పరిశీలించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అధికారులతో కలిసి గురువారం బస్టాండుకు వచ్చిన క్రమంలో స్థానిక జర్నలిస్టులు నట్రాఫిక్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేయగా దురుసు మాటలతో చిందులు వేశారు.

**జర్నలిస్టులు ఐతే ఏంటి..?**

ఎవరికి వకల్తా పుచ్చుకుని మాట్లాడుతున్నారు అని దురుసుగా వ్యవహరించారు. ప్రజలకోసం వకల్లా తీసుకుంటున్నామని చెప్పబోయె ప్రయత్నం చేయగా మళ్ళీ ఆగ్రహింతో ఊగిపోయారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ జర్నలిస్టులు కవరేజి నుంచి బయిటకు వచ్చారు.

**ఎమ్మెల్యే వ్యాఖ్యలు అప్రజాస్వామికం.. వెంటనే క్షమాపణ చెప్పాలి**

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తూ అమరదామంలో అత్యవసరంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు చొళ్ళేటి సునేందర్, నేరళ్ళ పరుశురాం, బలేరావు బాబ్జీ, రావుల రాజు, బుర్ర తిరుపతి, దాసరి రమేష్, సుమంత్, మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వ్యాఖ్యలు అప్రజాస్వామికం అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై ఎమ్మెల్యే నోరు పారేసుకోవడం గర్హనీయం అన్నారు. ఎవరి వకాల్తా పుచ్చుకున్నారని జర్నలిస్టులపై నోరు పారేసుకున్న ఎమ్మెల్యే ప్రస్తుతం ఎవరి వకాల్తా పుచ్చుకుని బస్టాండ్ ఆక్రమణల ఇనుప కంచ తొలగించారని జర్నలిస్టులు ప్రశ్నించారు.స్వార్థ రాజకీయాల కోసం పరకాల ప్రజల ప్రయోజనాలను పణంగా పెడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి జర్నలిస్టులపై చిందులు తొక్కుతూ ప్రజాస్వామిక విలువలను తుంగలో తొక్కారని తీవ్రంగా విమర్శించారు.

**బస్టాండ్ సెంటర్‌లో భారీ ధర్నా ఉ నిలిచిన రాకపోకలు**

సమావేశానంతరం జర్నలిస్టులందరూ కలిసి పరకాల బస్టాండ్ కూడలిలో భారీ ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సుమారు అరగంట పాటు సాగిన ఈ ధర్నా కారణంగా ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పరిస్థితిని గమనించిన సీఐ క్రాంతి కుమార్ జర్నలిస్టులకు నచ్చజెప్పి ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు కోగిల చంద్రమౌళి, శ్రీరామోజు వేణు, గూడెల్లి నాగేంద్ర, గూడెల్లి కార్తీక్, ఐలి విజయ్, బోజ శ్రీనివాస్ రెడ్డి, చిర్ర సతీష్, సత్యం, శ్రీనివాస్, అష్రఫ్, రాజు, శివ, పాషా, అబ్దుల్లా, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ప్రసాదం పంపిణీ









**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** అయ్యప్ప స్వామి మకరజ్యోతి మహోత్సవాలు, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్. శ్రీనివాస్ పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు అయ్యప్ప స్వామి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, చామకూర మల్లారెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె. సురేందర్ స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపతో నూతన సంవత్సరంలో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.



# తెలంగాణ జాగృతి పార్టీకి అధ్యయన కమిటీలు ఏర్పాటు

**కళాకారుల సమస్యలపై అధ్యయన**

**కమిటీ సభ్యురాలిగా పడాల మనోజ గౌడ్ ఎంపిక**

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ జాగృతి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ కళాకారుల సమస్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. తెలంగాణ జాగృతి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు. తెలంగాణ కళాకారుల సమస్యలపై అధ్యయన కమిటీ సభ్యురాలిగా, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల మనోజ గౌడ్‌ను ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ జాగృతి రాష్ట్రంలో నూతన ప్రాంతీయ పార్టీగా ఏర్పడనున్న నేపథ్యంలో, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పార్టీ భవిష్యత్ కార్యాచరణ, మ్యానిఫెస్టో రూపొందించడమే లక్ష్యంగా సుమారు 30 అంశాలతో వివిధ అధ్యయన కమిటీలను ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రధానంగా తెలంగాణ ఉద్యమ సమయంలో కళాకారులతో కలిసి ధూంధాం కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన అనుభవం, కళాకారుల సమస్యలపై ఉన్న అవగాహనను గుర్తించి పడాల మనోజ గౌడ్‌ను ఈ కమిటీలోకి ఎంపిక చేసినట్లు తెలిపారు. కళాకారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ జాగృతి పార్టీ భవిష్యత్ కార్యాచరణ, మ్యానిఫెస్టో రూపొందించబడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ అధ్యయన కమిటీలో అందే సదానందం, సుజిత్ రావు తదితరులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు.

# నిరుపేద ఆదివాసి విద్యార్థులకు దాతల సహాయం

## కొమరం భీం కాలనీలో బ్లాంకెట్లు, బియ్యం, నగదు విరాళం.





**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా మావల మండలం కొమరం భీం కాలనీ గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసి విద్యార్థుల చలి కష్టాలను దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో పలువురు దాతలు స్పందించారు. నిర్మల్ జిల్లాకు చెందిన పద్మావతి తండ్రి గోపికిషన్, పాలివాల్ (నిర్మల్) తమ వంతు సాయంగా 30 మంది ఆదివాసి విద్యార్థిని విద్యార్థులకు బ్లాంకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మురళి, అజయ్, డాక్టర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొమరం భీం కాలనీలో నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని సందర్శించిన దాతలు, విద్యార్థులకు మలమూత్ర విసర్జన సౌకర్యాల కోసం తాత్కాలిక బాత్రూంల నిర్మాణానికి రూ.5,000 నగదు విరాళంగా అందజేశారు. నిర్మల్ జిల్లాకు చెందిన పలువురు దాతలు కొమరం భీం కాలనీలో చదువుతున్న నిరుపేద ఆదివాసి పిల్లల కోసం చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని 30 మంది విద్యార్థులకు బ్లాంకెట్లు, అలాగే 50 కిలోల బియ్యాన్ని కూడా అందజేశారు. ఆదివాసి పిల్లల పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించి, సహాయం అందించినందుకు కొమరం భీం కాలనీ గ్రామస్తులు, నిర్వాహక కమిటీ సభ్యులు, విద్యార్థుల తరఫున దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, వెట్టి మనోజ్, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి, గోడం రేణుక మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, ఉయిక ఇంద్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు, గద్దేల శంకర్ అన్న బహుజన సీనియర్ నాయకులు, మర్సకోల అశోక్ ఆదివాసి విద్యార్థి సంఘం గౌరవాధ్యక్షులు, దేవాత స్కూల్ టీచర్, పుస్నక రామేష్, ఉయిక చందు తదితరులు పాల్గొన్నారు. నిరుపేద ఆదివాసి విద్యార్థులకు అండగా నిలిచిన దాతల సేవాభావం ఆదర్శనీయమని గ్రామస్తులు ప్రశంసించారు.

# పాఠశాల విద్యార్థులే రహదారి భద్రతకు దూతలు కావాలి

## రహదారి భద్రత పై బేగంపేట

## ఎయిర్ ఫోర్స్ స్కూల్‌లో అవగాహన సదస్సు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జాతీయ రహదారి భద్రత పై అవగాహన సదస్సును బేగంపేటలోని ఎయిర్ ఫోర్స్ స్కూల్‌లో నిర్వహించినట్లు నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కలిపించారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్,డీసీపీ రాహుల్ హెగ్డేల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని తలపెట్టారు. ఈ సందర్భంగా నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం అనేది కేవలం జరిమానాల నుంచి తప్పించుకోవడానికి మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి ప్రాణ రక్షణకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. సడక్ సురక్ష - జీవన్ రక్ష అనే నినాదాన్ని ప్రతి విద్యార్థి తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు రహదారి భద్రత దూతలుగా మారి, తమ తల్లిదండ్రులు,స్నేహితుల్లో మార్పు తీసుకురావాలని కోరారు. మైనర్ డ్రైవింగ్ వద్దని,అలా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాపాయానికి దారితీస్తుందని విద్యార్థులకు హెచ్చరించారు. ద్విచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు హెల్మెట్, కారులో ప్రయాణం చేస్తే సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ జీబ్రా క్రాసింగ్‌లను మాత్రమే ఉపయోగించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కమాండర్ గ్రూప్ కెప్టెన్ నీరజ్ కుమార్ చౌబే, సీఈఓ గ్రూప్ కెప్టెన్ ఏ. ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి వి. పూర్ణిమ, ఫ్లైట్ లెఫ్టినెంట్ కాంచన్, వింగ్ కమాండర్ ఎస్. జి. మాగోత్రా పాల్గొన్నారు. బేగంపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. జనకిరాములు, టీటీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబాల నేటి యువతకు ఆదర్శం

## నివాళులు అర్పించిన పలువురు నేతలు

**అక్షర విజేత ఖమ్మం :-** దివంగత హేతువాద సంఘం నేత, కాంగ్రెస్ వాది, గ్రామ అభివృద్ధి ప్రదాత అంబాల నరసయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని హేతువాద సంఘం, సిపిఎం, కాంగ్రెస్, గోపా, గౌడ సంఘం నేతలు అన్నారు. గురువారం కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో అంబాల నరసయ్య సంస్మరణ సభను హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు కన్నెబోయిన అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో హేతువాద సంఘం నాయకులు బివి రాఘవులు, కట్టెకోల చిన నరసయ్య, బోగా గిరి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెంకటరత్నం కొరివి, సిపిఎం మండల కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు బిక్కసాని గంగాధరరావు, బి ఆర్ ఎస్ కార్మిక సంఘం నాయకులు కాసాని నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు టి శ్రీనివాసరావు జి మల్లయ్య, బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి రమణారావులు అంబాల చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి హేతువాద ఉద్యమంలో చురుకుగా పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేయడంలో అహర్నిశలు పాటుపడ్డారన్నారు. గ్రామ అభివృద్ధిలో తన వంతుగా కృషి చేస్తూ ఉన్నత పాఠశాలను తీసుకురావడంతో పాటు గ్రామానికి త్రాగునీరుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలలో తాను భాగస్వామ్యమయ్యాడన్నారు. మూఢనమ్మకాల విషయంలో ప్రజలను మరింత చైతన్యవంతం చేశాడని వారు పేర్కొన్నారు. గ్రామంలోని యువత చెడు మార్గాన పట్టకుండా వారికి వెన్నంటే ఉన్నారన్నారు. మొదట ఆస్తికవాదిగా అడుగులు వేసిన అంబాల ఆ తర్వాత కాలంలో హేతువాద ఉద్యమం పట్ల ఆకర్షితుడై చివరి శ్వాస వరకు హేతువాదిగానే తన జీవిత జీవితాన్ని కొనసాగించాడన్నారు.

**గోపా, గౌడ సంఘం నేతల నివాళులు**



అంబాల నరసయ్యకు పలు సంఘాల నేతలు నివాళులు అర్పించారు. ఐఎంఏ రాష్ట్ర నాయకులు, గోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్లపల్లి శేషగిరిరావు, కూసుమంచి మాజీ ఎంపీపీ బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాదులు ఐతగాని జనార్ధన్, విప్లవ కుమార్ తదితరులు అంబాల సేవలను కొనియాడారు ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

# రైతు వేదికలో కల్యాణ లక్ష్మ.. సాది ముబారక్ చెక్కులు పంపిణీ










**అక్షర విజేత ఎర్రుపాలెం:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఆడబిడ్డలకు పెళ్ళికానుకగా కళ్యాణ లక్ష్మ షాదీ ముబారక్ చెక్కులు మంజూరు చేసినందుకు ఆయనకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రైతు వేదికలో వివిధ గ్రామాలకు సంబంధించిన115 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మ, షాది ముబారక్ చెక్కులను స్థానిక తహసిల్దార్ మన్నే ఉషా శారద అధ్యక్షతన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి నూతన సర్పంచుల సమక్షంలో గురువారం చెక్కులను పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బండారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షమం కోరుతూ బడు బలహీన వర్గాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం కోసం చెక్కులను మంజూరు చేయటం జరిగిందని దాన్ని అందరు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం చేసే మంచి పనులకు చేయూతను అందించాలని ఆయన లబ్ధిదారులను కోరారు. కార్యక్రమంలో 31 గ్రామపంచాయతీ సర్పంచులు, అధికారులు ,అనాధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి శ్రీ సద్గురు అడానేశ్వర సప్తాహ కార్యక్రమం ప్రారంభం

**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ లోని సుశ్రీని లోమా అడానేశ్వర సేవాశ్రమము 1997 సంవత్సరంలో ఆదిలాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో స్థాపించబడినది. అప్పటినుండి ప్రతి సంవత్సరము సద్గురు అడానేశ్వరుని మహాసమాధి దినోత్సవం ను పురస్కరించుకుని జనవరి 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు సేవాశ్రమంలో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ సద్గురు అడానేశ్వరుని 39వ మహాసమాధి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొనుటకు ఏర్పాట్లు పూర్తి అయినాయి. ఈ ఏడు రోజుల సత్సంగ కార్యక్రమంలో పాల్గొనడానికి అదిలాబాద్ పట్టణమే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి మరియు మహారాష్ట్ర లోని నాందేడ్, పూనే,ముంబై, నాసిక్ మొదలగు పట్టణాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నారు. ఈ సత్సంగ కార్యక్రమం అతి మంగళమయమైన పవిత్రమైన వాతావరణంలో అత్యంత శాంతియుతంగా నిర్వహించడం జరుగుతుంది కనుక స్థానిక భక్తులు కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని తన మన ధన రూపంలో తమ సేవను సద్గురు చరణముల వద్ద అర్పించుకొని సద్గురు కృపకు పాత్రులు కాగలరని సుశ్రీ నీలోమా అడానేశ్వర సేవాశ్రమం తరపున హృదయపూర్వకశీగా కోరుతున్నాము.



# చెట్ల తిమ్మాయిపల్లి లో మొదటి గ్రామ సభ విజయవంతం



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట్ మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామంలో మొదటి గ్రామసభ విజయవంతంగా జరిగింది. ఈ సభలో గ్రామంలో పరిశుభ్రత డ్రైనేజీ కాలువలు గ్రామ అభివృద్ధి ఎక్కువగా చర్చించారు. ఈ సభలో ముఖ్యమైన తీర్మానాలు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆక్రమించిన చెరువు నుండి నీరు వెళ్లే కాలువను ఎదవిధిగా నిర్మించడం గ్రామ సభలో తీర్మానించడం జరిగింది. దీనివలన చుట్టుపక్కల ఉన్న రైతులకు మేలు జరుగుతుందని న తీర్మానించడం జరిగింది. గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థల సేకరణ, చౌరస్తాల వద్ద నాలుగు నీళ్ల ట్యాంకులను, ఎల్లమ్మ గుడి వద్ద బోరు వేయడం. ఈ గ్రామ సభలో సర్పంచ్ మాలోత్ హంసి మనోహర్, ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి రమేష్, వార్డ్ మెంబర్లు,ఫీల్డ్ అసిస్టెంట్ సత్తయ్య, మాజీ ఉప సర్పంచ్లు అంబర్పేట బాలకృష్ణ, ముఖేష్ అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్ లు, కార్యకర్తలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రానికి చెందిన గద్ధల వజ్రమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రోజు ఉదయం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మర్కూక్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సర్పంచ్ బుల్లె రాణి మల్లేశం ద్వారా ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సాయిని మహేష్, మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, వార్డు సభ్యులు, రాజు, నాగరాజు,పుట్ట రవి నాయకులు సుధాకర్ రెడ్డి, బబ్బురి శ్రీనివాస్,శ్రీను, పరుసరాములు తదితరులు ఉన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్‌లో స్ట్రీట్ లైట్ సమస్యకు తక్షణ పరిష్కారం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీలో ఉదయం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు గత కొన్ని రోజులుగా స్ట్రీట్ లైట్లు పనిచేయడం లేదని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ కృష్ణకు ఫ్రెండ్స్ కాలనీ మెయిన్ రోడ్‌లో రెండు కొత్త స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కృష్ణ కార్పొరేటర్ నిధులతో వెంటనే కొత్త లైట్లు తెప్పించి బిగించారు. తక్షణ చర్యలతో సమస్య పరిష్కారమవడంతో కాలనీ మహిళలు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన గంగ వెంల్ల,నర్సింలు(60)అనారోగ్యంతో మరణించడంజరిగింది.ఈ విషయం తెలుసుకున్న సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి గురువారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.వారితోపాటు మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్ గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్ కొండపోచమ్మ డైరెక్టర్ కిషన్ దేగల నర్సింలు లక్ష్మణ్ కాళిదాస్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్ష



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో మండల ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం డా బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది,ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ కారుడు సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రెండు సంవత్సరాలు గడిచిన మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఇల్లంతకుంట మండల ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారు,ఎన్నికలు వస్తే తప్ప ప్రజలను గుర్తించని నాయకులు ఉండటం చాలా బాధాకరమణి అన్నారు, వెంటనే ఎమ్మెల్యే స్పందించి డిగ్రీ కళాశాల మంజురు చేయాలి, రోడ్ల సమస్యలు పరిష్కరించాలి, క్రీడాకారులకు మినీ స్టేడియం మంజూరు చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది, హామీ ఇచ్చేంతవరకు రిలే నిరాహార దీక్ష కొనసాగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి తీపిరెడ్డ తిరుపతి రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండ్రేడ్డి రాజు,బిజెపి రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శ




**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని వెల్జిపురం గ్రామంలో గురువారం సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ వాళ్ల తాత నాయిని రాజిరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,వీరితోపాటు అనంతగిరి సర్పంచ్ అరుకాల నవీన్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ రెడ్డి, మండల రజక సంఘం అధ్యక్షులు బొల్లారం పరశురాములు, వెల్జిపురం ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి, నరేష్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్ పందిళ్ళ యాదగిరి,సోనవేని పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీనీ వీడి బిజెపిలో చేరిన నవాబ్ పెట్ మండల నాయకుడు అశోక్ ముదిరాజ్

## కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా చేవెళ్ల నియోజకవర్గం, నవాబ్ పెట్ మండల పరిధిలోని దాతాపురం గ్రామానికి చెందిన ఊరడి అశోక్ గురువారం మాజీ శాసనసభ్యులు, బీజేపీ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ కె ఎస్ రత్నం, మండల అధ్యక్షులు చంద్రకాంత్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అశోక్ ముదిరాజ్ కు బిజెపి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ, నవాబ్ పెట్ మండలంలో బిజెపి పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని అన్నారు. వచ్చే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటడం ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, దళిత మోర్చ నాయకులు గాలయ్య, ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, నరేగూడ బూత్ అధ్యక్షులు వెంకట్, శంకరయ్య, కిష్టయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై కౌన్సిలింగ్



**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలో పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పీఎం శ్రీ ఆదర్శ మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.తిరుపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ నాగరాజు, ముఖ్య అతిథిగా మండల ఎంఈఓ ఎండి అఫ్రోజ్ అహ్మద్ , గణపురం గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాసులు ముఖ్య వక్తులుగా సదానందం,రాజన్న మండలం లోని 10వ తరగతి చదివే విద్యార్థులు టీజీ ఎంఎస్ గణపురం విద్యార్థుల టీచర్ల సమక్షంలోఈకార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ కెరీర్లోఎంచుకుని సాధించాల్సిన లక్ష్యల గురించి అందుకోసం ఎంతో శ్రమతో,ప్రత్యేక శ్రద్ధ తో చదవాలని , పరీక్షలు సమీపించిన తరుణం లో సమయం వృథ చేయకుండా ఒక కచ్చితమైన ప్రణాళికతో ముందుకు సాగాలని జీవితంలో త్వరగా స్థిరపడాలని పేర్కొన్నారు.తగుఉదాహరణలతోజీవితంలోఎదుర్కొంటున్నఆర్థిక,సామాజిక సమస్యలు కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల కష్టాలు ఆటంకాలు కాకుండా చదువుపై మాత్రమే దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించడం జరిగింది.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు

# స్ఫూర్తి మిత్ర ఫౌండేషన్ చేయూత



**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం మంతటి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం స్ఫూర్తి మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంతటి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సుమారు 100 మంది పేద విద్యార్థులకు మౌలిక సామాగ్రిని పంపిణీ చేశారు.స్పోర్ట్స్, యూనిఫామ్, వాటర్ బాటిల్, ప్లేట్, స్టేషనరీ సామాగ్రి స్ఫూర్తి మిత్ర ఫౌండేషన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం, నర్సింహులు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, అల్లావుద్దీన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, మధుసూదన్, గౌడ్ అశోక్ రెడ్డి, భార్గవి,స్ఫూర్తి మిత్ర ఫౌండేషన్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు

# రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ ఎస్సీ ఎస్టీలు ముందడుగు వేయాలి



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ ఎస్సీ ఎస్టీలు ముందడుగు వేయాలని అన్ని రంగాల్లో పై చేయి సాధించాలని భూపాలపల్లి బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్ అన్నారు.గణపురం బీసీ జేఏసీ చైర్మన్ బత్తిని శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ సర్పంచ్ లకు ఘనంగా సన్మానించారు. మొదట పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేయాలని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో బీసీ ఎస్సీ ఎస్టీ ల ప్రాతినిధ్యం పెరగనుందని అందుకు అనుగుణంగా అన్ని సంఘాల నాయకులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ సర్పంచ్ కావటి రజిత రవీందర్, బుద్ధారం సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, బస్వరాజు పల్లి సర్పంచ్ చింతకుంట్ల సునీత శ్రీనివాస్, ధర్మారావుపేట సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్, పరశు రాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్, మైలారం సర్పంచ్ భూక్య సమ్మయ్య, బుర్ర కాయలగూడెం సర్పంచ్ తుమ్మల సంపత్, ఒరుగంటి కృష్ణ గౌడ్ లను సన్మానించగా సన్మాన వేదికలో జేసీ జిల్లా కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ యాదవ్, కొత్త వెంకన్న ,మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, వైనాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బజార్ హత్నూర్ మండల కేంద్రంలో 31 గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు ఘన సన్మానం



**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు ఎంపీడీఓ, ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలులో సర్పంచ్‌లు చూపిన కృషిని గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పనిచేస్తే మరింత ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పచ్చదనం వంటి అంశాల్లో సర్పంచ్‌లు చురుకుగా పనిచేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సర్పంచ్‌లు తమ గ్రామాల అభివృద్ధికి అధికారుల సహకారం ఎప్పటికీ అవసరమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత సమర్థంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# కాగజ్ నగర్లో తాగునీటి కష్టాలు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కారణంగా తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. నీటి కొరతతో ప్రజలు రోడ్లపై ఉన్న ఎస్పీఎమ్ వాటర్ ట్యాపులపై ఆధారపడాల్సి వస్తోంది. చాలామంది తమ పనులు వదిలి నీటికోసం క్యూలలో నిలబడుతున్నారు. ఈ సమస్యను అధికారులు త్వరగా పరిష్కరించాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్కు డాక్టరేట్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఇట్నూరి శారద, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి 'డిజైన్, సింథసిస్ అండ్ కంప్యుటేషనల్ స్టడీస్ ఆఫ్ ఇండోల్-ఆంటి క్యాన్సర్ ఏజెంట్లు అంశంపై పరిశోధన పూర్తి చేసి పీహెచ్ పట్టా పొందారు. అసోసియేట్ ప్రొఫెసర్ కె. ప్రేమలత పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగింది. ఈ సందర్భంగా డా. శారదను కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. డి. లక్ష్మనరసింహం, అకాడమిక్ కోఆర్డినేటర్ డి. జనార్ధన్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై ఎమ్మెల్యే రేవూరి వ్యాఖ్యలు.. రాస్తారోకో..!



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్థానిక జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసనగా జర్నలిస్టులు రాస్తారోకో చేశారు. పరకాల బస్టాండ్ వద్ద ఆక్రమణల తొలగింపును పరిశీలించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అధికారులతో కలిసి గురువారం బస్టాండుకు వచ్చిన క్రమంలో స్థానిక జర్నలిస్టులు నట్రాఫిక్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేయగా దురుసు మాటలతో చిందులు వేశారు.

**జర్నలిస్టులు ఐతే ఏంటి..?**

ఎవరికి వకల్తా పుచ్చుకుని మాట్లాడుతున్నారు అని దురుసుగా వ్యవహరించారు. ప్రజలకోసం వకల్లా తీసుకుంటున్నామని చెప్పబోయె ప్రయత్నం చేయగా మళ్ళీ ఆగ్రహింతో ఊగిపోయారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ జర్నలిస్టులు కవరేజి నుంచి బయిటకు వచ్చారు.

**ఎమ్మెల్యే వ్యాఖ్యలు అప్రజాస్వామికం.. వెంటనే క్షమాపణ చెప్పాలి**

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తూ అమరదామంలో అత్యవసరంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు చొళ్ళేటి సునేందర్, నేరళ్ళ పరుశు రాం, బలేరావు బాబ్జీ, రావుల రాజు, బుర్ర తిరుపతి, దాసరి రమేష్, సుమంత్, మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వ్యాఖ్యలు అప్రజాస్వామికం అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై ఎమ్మెల్యే నోరు పారేసుకోవడం గర్హనీయం అన్నారు. ఎవరి వకాల్తా పుచ్చుకున్నారని జర్నలిస్టులపై నోరు పారేసుకున్న ఎమ్మెల్యే ప్రస్తుతం ఎవరి వకాల్తా పుచ్చుకుని బస్టాండ్ ఆక్రమణల ఇనుప కంచ తొలగించారని జర్నలిస్టులు ప్రశ్నించారు.స్వార్ధ రాజకీయాల కోసం పరకాల ప్రజల ప్రయోజనాలను పణంగా పెడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి జర్నలిస్టులపై చిందులు తొక్కుతూ ప్రజాస్వామిక విలువలను తుంగలో తొక్కారని తీవ్రంగా విమర్శించారు.

**బస్టాండ్ సెంటర్లో భారీ ధర్నా ఉ నిలిచిన రాకపోకలు**

సమావేశానంతరం జర్నలిస్టులందరూ కలిసి పరకాల బస్టాండ్ కూడలిలో భారీ ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సుమారు అరగంట పాటు సాగిన ఈ ధర్నా కారణంగా ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పరిస్థితిని గమనించిన సీఐ క్రాంతి కుమార్ జర్నలిస్టులకు నచ్చజెప్పి ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు కోగిల చంద్రమౌళి, శ్రీరామోజు వేణు, గూడెల్లి నాగేంద్ర, గూడెల్లి కార్తీక్, ఐలి విజయ్, బోజ శ్రీనివాస్ రెడ్డి, చిర్ర సతీష్, సత్యం, శ్రీనివాస్, అష్రఫ్, రాజు, శివ, పాషా, అబ్దుల్లా, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక









**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ సర్వసభ సమావేశం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్. నాగుల్ మీరా ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించడం జరిగింది . అనంతరం కమిటీలను నియమించారు . ఇట్టి కమిటీ ని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు తుంబూరి సునీల్ కుమార్ రెడ్డి ప్రకటించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ , ట్రెసాజిల్లా అధ్యక్షులు తుంబురు సునీల్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు , టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి జయపాల్ , ట్రేసా రాష్ట్ర కోశాధికారి బొగ్గవరపు వెంకటేశ్వరరావు , త్రెసా జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నేటి వీర వెంకట ప్రసాద్ , మహిళా విభాగం వసంత , టి జి పి ఓ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా , రాష్ట్ర ఉపాధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు , ట్రెసా జిల్లా బాధ్యులు మలీద వెంకట్ , అజీజ్ లు పాల్గొన్నారు .

జిల్లా నూతన కమిటీ...

జిల్లా అధ్యక్షులు :
మన్నే. గురుమూర్తి...

జిల్లా ప్రధాన కార్యదర్శి :
చిమట. వీరబాబు

కోశాధికారి :
షేక్.జమాల్

వర్కింగ్ ప్రెసిడెంట్ :
షేక్ అన్వర్ పాషా, బానోతు రవికుమార్

మహిళా అధ్యక్షరాలు:
1)మాటూరి మమత
2) తూమాటి శైలజ

అసోసియేట్ అధ్యక్షులు :
నెల్లూరి లవన్ కుమార్

జిల్లా ఉపాధ్యక్షులు
1)కొండబాల. వెంకటేశ్వర్లు
2)ఆరెపుల రమేష్
3) సింగిరెడ్డి దయాకర్ రెడ్డి
4) తేజవత్ కేసియా
5) చంద్రన్న గౌడ్
6) మెంటం శ్రీను
7) మానుకొండ సంపత్ కుమార్
8) ఆంగోతు ఉపేందర్
9) వడ్డే బోయిన ఉపేందర్

సహాయ కార్యదర్శిలు:
1) తిరుమల శెట్టి శ్రీనివాస్
2) గుడిపాటి బాలకృష్ణ
3) బానోతు వీరన్న
4) తురక వీరభద్రం
5) తురక కోటయ్య
6) దొబ్బల చంద్రశేఖర్
7)జంగాల శ్రీనివాస్
8) షేక్ పాషా

మహిళా ఉపాధ్యక్షులు
పడిగెల హైమావతి
నేరేటి శారద
బొబ్బ యశోద
కుంజ రాదా

మహిళ కార్యదర్శులు
కేతమ్మ
పెద్దల నాగవాణి
దోమల అనిత
బానోతు విజయలక్ష్మ
వి.రంగమ్మ
జిల్లా రమణ

ఆర్గనైజింగ్ సెక్రటరీస్:
1) మూడు శ్రీనివాస్
2) మూర్తి నాగరాజు
3) కాక వెంకటేశ్వర్లు
4) బానోత్ నర్సింగ్ నాయక్
5,) షేక్ నాగుల్ మీరా
6) షేక్ జానీ
7) కొండబోయిన తిరుమల్ రావు
8) సిలువేరు నరేష్

కల్చరల్ సెక్రటరీస్:
1)రెంటాల బిక్షం
2)పగిడి కత్తిలా వీరబాబు
3)సూర్యదేవర సుధాకర్

స్పోర్ట్స్ సెక్రటరీస్
1(మోదుగు వీరబాబు
2(ఆవుల నాగార్జున రెడ్డి
3)కె.భూపతి రావు

మహిళా విభాగం మహిళా అధ్యక్షరాలు జిల్లా కార్యవర్గ సభ్యులు పోతన బోయిన నరసింహారావు పాలపాటి శ్రీను ఎస్. పద్మ జె. శారద రమాదేవి షేక్ మస్తాన్ ఇస్తారి భూక్య విజయలక్ష్మ ఎం చంద్రకళ శ్రీదేవి

# బజార్ హత్నూర్లో 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ 2026 టార్చ్ ర్యాలీ







**అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఈ రోజు ఎస్ కే అఖిల్ పెట్ జెడ్ పి ఎస్ ఎస్ బజార్ హత్నూర్ గారి ఆధ్వర్యంలో 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ 2026 కార్యక్రమానికి సంబంధించిన టార్చ్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ శివాజీ చౌక్ నుండి జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ బజార్ హత్నూర్ వరకు సాగింది. ఈ కార్యక్రమానికి కే. శ్యాంసుందర్ తహసిల్దార్ బజార్ హత్నూర్, శ్రీనివాస్ ఎంపీడీఓ బజార్ హత్నూర్, పర్చ సాయన్న సర్పంచ్ బజార్ హత్నూర్, జడ్పీ ఎస్ ఎస్ బజార్ హత్నూర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఇతర సంబంధిత అధికారులు హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు, పాలనపై అవగాహన, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నినాదాలతో ర్యాలీని విజయవంతం చేశారు. ఈ టార్చ్ ర్యాలీలో సుమారు 100 మంది పాల్గొన్నారు. ర్యాలీ మధ్యాహ్నం 01:45 గంటలకు ప్రారంభమై 02:20 గంటల వరకు క్రమబద్ధంగా కొనసాగి ప్రశాంతంగా ముగిసింది.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నిర్మాణాలను ఫిబ్రవరి 15 లోగా పూర్తిచేయాలని

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు





**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఈజీఎస్ పనుల ప్రగతిపై మండలాలు, గ్రామాల వారీగా జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పేద ప్రజలకు స్థానికంగా ఉపాధిని కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో వసతులను అభివృద్ధి చేసేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రహదారులు, ఫాంపాండ్, ప్లాంటేషన్, నర్సరీ, ఇంకుడు గుంతలు, ఫారెస్ట్ ట్రంచేస్ తదితర ఎంఎన్ఆర్ ఇజిఎస్ పథకంలో చూయించిన అన్ని పనులను పూర్తిచేసి టార్గెట్ ప్రకారం గ్రామ పంచాయతీల వారీగా ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ, అంగన్వాడి భవనాలు ఇతర నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఇంకా నిర్మాణం చేపట్టని వాటిని వెంటనే నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు పేమెంట్ త్వరగా వచ్చేలా చూడాలని అన్నారు. అన్ని మండలాల్లో టెక్నికల్ అసిస్టెంట్ల సేవలు వినియోగించుకునేలా రెండు రోజులలో టెక్నికల్ అసిస్టెంట్లను అన్ని మండలాలలో అడ్జస్ట్ చేస్తామని అన్నారు. గ్రామాల వారీగా ఉపాధి హామీ కూలీలకు నిర్దేశించిన లక్ష్యం మేరకు కచ్చితంగా పని దినాలు కల్పించాలని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పనిచేయాలనే ఉద్దేశం ఉన్నవారే ఎన్ఆర్ఇజిఎస్ సిస్టం లో ఉండాలని అన్నారు. పనిచేయడానికి ఇష్టం లేనివారు వెళ్ళిపోవచ్చు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జెడ్పి సీఈఓ రమేష్, డీపీఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అసిఫాబాద్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం







**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ నందు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిటిఓ శంకర్ నాయక్ ఎంఈఓ రాథోడ్ సుభాష్ పాల్గొన్నారు తదుపరి స్కూల్ విద్యార్థులకు అతివేగం వల్ల కలిగే నష్టాలను హెల్మెట్ ధరించడం వల్ల కలిగే లాభాలను గురించి విద్యార్థులకు వివరించారు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయాలని అన్నారు తదనంతరం పాఠశాల సిబ్బందితో విద్యార్థులతో రోడ్డు భద్రత గురించిన ప్రతిజ్ఞను చేయించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజమల్లు ఏ ఎం వి ఐ రాజశేఖర్ ఏఎంవిఐ సంజయ్ ఏ ఎం బి ఐ పాఠశాల సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు









జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అర్హులైన దివ్యాంగులకు

పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ జారీ.

బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి కట్టుదిట్టమైన చర్యలు

అంతర్జాతీయ దివ్యాంగుల

దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**అక్షర విజేత ఖమ్మం:** జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెలరోజులు ఆలస్యంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సంక్షమ కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా యంత్రాంగం ముందంజలో ఉంటుందని అన్నారు. దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకం సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగ జంటలకు సంబంధిత వివాహ ప్రోత్సాహకం త్వరగా అందేలా చూడాలని అన్నారు. స్కాలర్ షిప్, దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీలో లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అర్హులైన దివ్యాంగులందరికి పారదర్శకంగా సదరం సర్టిఫికెట్ అందించేలా చర్యలు తీసుకున్నామని, అర్హులకు అందేలా సదరం సర్టిఫికెట్ జారీ అంశాన్ని ర్యాండంగా చెక్ చేస్తామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కంటి చూపు సమస్య వల్ల బిడ్డను పాఠశాలకు పంపడం లేదని ఒక దరఖాస్తు వచ్చిందని, ఖమ్మం జిల్లాలో కంటిచూపు సమస్య ఉన్న పిల్లల కోసం ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. వీధి వ్యాపారాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులలో దివ్యాంగులకు 5 శాతం అమలు అయ్యేలా చర్యలు చేపట్టామని అన్నారు. దివ్యాంగులకు ఆత్మ గౌరవ భవనం మంత్రి అనుమతితో త్వరలో భూ కేటాయింపులు చేస్తామని అన్నారు. నూతన మీ-సేవా కేంద్రాల ఏర్పాటులో దివ్యాంగులకు 5 శాతం అందేలా చూస్తామని, కేంద్ర ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. హైదరాబాద్ కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో తాను బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేశానని అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా నిబంధనల ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని అన్నారు. దివ్యాంగ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

**దివ్యాంగ ఉద్యోగుల సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ**

దివ్యాంగుల కోసం ఆత్మ గౌరవం భవనం కేటాయింపు చేయాలని అన్నారు. దివ్యాంగులకు రవాణా నిమిత్తం వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ జారీ లో సమస్యలు రాకుండా చూడాలని కోరారు. విద్యా శాఖలో నూతనంగా ప్రారంభించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అద్భుతంగా పని చేస్తుందని, దీనిని అద్భుతంగా రూపొందించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొని మొదటి, రెండవ స్థానంలో నిలిచిన దివ్యాంగులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేసి దివ్యాంగులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షమ అధికారిణి విజేత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ. డా. వేణుమాధవ్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, దివ్యాంగ సంఘ ప్రతినిధులు, స్వచ్ఛంధ సంఘ సభ్యులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం రక్షణ సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్

**అక్షరవిజేత, దేవరకొండ :** భారతదేశంలో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడం ఒక మైలురాయి అని ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్ అన్నారు. హైదరాబాద్ లోని సమాచార హక్కు భవన్ లో గురువారం నాడు సమాచార హక్కు చట్టం రక్షణ సమితినూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం అవినీతిని అరికట్టడం, పౌరులకు సాధికారత కల్పించడం లో దోహదపడుతుందని ఆయన అన్నారు.ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడం కోసం బలమైన చట్టపరమైన చర్యలు పౌరులు తమ హక్కులను వినియోగించుకోవడానికి అనువైన చట్టమే సమాచార హక్కు చట్టం 2005 అని ఆర్టీఐ కమిషనర్ అన్నారు..ప్రభుత్వ అధికారులను జవాబుదారీగా ఉంచడానికి ఇది శక్తివంతమైన సాధనం లా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్ రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎండీ జిలనీ



సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# దాతలకు సన్మానం





**అక్షర విజేత ఖమ్మం:-** జనవరి 8 న బోరుబావి ప్రారంభోత్సవం మరియు మోటారు స్విచ్ ఆన్ కార్యక్రమం లో గౌరవనీయ దాతలు 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ మరియు కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులకి జిపిఎస్ స్తంభాని నగర్ పాఠశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పెసర ప్రభాకర్ రెడ్డి (ఏఎంఓ), బాజోజు ప్రవీణ్ కుమార్ (సీఎంఓ), ఏ వి శైలజ లక్ష్మ (ఎం ఇ వో), సి హె చ్. కృపా బాలానందం (సి హె చ్ ఎం) జీహెచ్ఎస్ శాంతినగర్, బండి నాగేశ్వర రావు (ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ సభ్యుడు), టీ. అరుంధతి (ఆపీసీ చైర్మన్), టీ. జీవన్ (ఎచ్ ఎం), మరియు పాషా, శివరాం, నాగదుర్గ, గోపాల్, అజయ్, గణేష్, శ్యామ్, నాగమణి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల సాధన పి ఆర్ టి యు తోనే సాధ్యం

కృష్ణ మండలం విద్యాధికారి నిజామొద్దీన్ వై జనార్దన్ రెడ్డి




**అక్షర విజేత కృష్ణ :** పి అర్ టి యు టి ఎస్ 2026 డైరీని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముదుమాల నందు మండల విద్యాధికారి నిజాముద్దీన్,గుడేబల్లూరు కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు గణేష్ సింగ్ డైరీ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పి అర్ టి యు సంఘం అతిపెద్ద సంఘమని,అదేవిధంగా పిఆర్టియు నాయకులు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం కృషి చేస్తూ పరిరక్షస్తున్నారని కొనియాడారు. అనంతరం పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేటజిల్లా అధ్యక్షులు వై జనార్దనరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు సంబంధించి పరిష్కరించబడ్డ ప్రతి సమస్య కూడా పి ఆర్ టి యు తోనే సాధ్యమైంది అన్నారు. అత్యంత ప్రాధాన్య అంశం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానము రద్దు కొరకు పి ఆర్ టి యు ఉద్యమ బాట పట్టి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుందని, త్వరలోనే సమస్యల సాధన కోసం రాష్ట్ర సంఘంపై జిల్లా శాఖ ఒత్తిడి తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు దండు శేఖర్ ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ అజయ్ కుమార్ ఉపాధ్యాయులు కార్యవర్గ సభ్యులు కురుమయ్య శ్రీనివాసు రమేష్ తిమ్మప్ప మాధవి హేమ మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు..

# బ్లడ్ బ్యాంక్ నూతన భవన నిర్మాణకి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**అక్షర విజేత అరకులోయ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,అరకు వ్యాలీ మండల కేంద్ర పరిధిలో గల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ప్రాంగణంలో సుమారు అక్షరాల 95 లక్షలతో రక్త నిధి నిల్వలు కేంద్రం బ్లడ్ బ్యాంకు, నూతన భవన నిర్మాణం పనులను గురువారం భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం,

**ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, మాట్లాడుతూ**

అరకు ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయడం వలన అరకు నియోజకవర్గంలో గల ప్రజలకు అత్యవసర పరిస్థితులలో బ్లడ్ అవసరం అయితే పాడేరు,విశాఖపట్నం వెళ్లకుండా ఇక్కడే బ్లడ్ దొరకడం వలన అత్యవసర కేసులు ప్రాణాలు కాపాడడానికి అవకాశం ఉంటుందని అన్నారు.బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణ పనులు నాణ్యత పాటించి,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గతేదారులను సూచించారు ఈ కార్యక్రమంలో అరకు ఏరియా హాస్పిటల్ సూపరెంటెంట్ రాము, డాక్టర్లు,నర్సులు,ప్రభుత్వ అధికారులు,వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజును సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి

శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందజేత

శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి 29వ వార్షికోత్సవం



**అక్షర విజేత గజ్వేల్:** శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక,అధ్యక్షుడు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును శాలువాతో ఘనంగా సన్మానించి దేవాలయ ఆహ్వాన పత్రికను తన నివాసంలో అందజేశారు. ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి.ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు శివపార్వతుల కళ్యాణం రేణుక జమదగ్ని కళ్యాణం వాసవి మాతకు కుంకుమార్చన రుద్ర యాగం వివిధ ప్రత్యేక పూజలు 1-02-2026 తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేశారు.

# కాంగ్రెస్ మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ఇంటికి వచ్చిన ఆడబిడ్డలకు అతిధి మర్యాదలతో పసుపు కుంకుమలు చీర, తాంబూలాలతో సంప్రదాయ సత్కారం. గురువారం ఎర్రవెల్లి నివాసంలో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ను కలిసిన మంత్రులు కొండా సురేఖ, దనసరి సీతక్క మరికొద్ది రోజుల్లో, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న సందర్భంగా, జాతరను సందర్శించాల్సిందిగా కోరుతూ కేసీఆర్ ప్రభుత్వం తరపున ఆహ్వానించారు.

# కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రంగోలి పోటీలు




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ.. రంగోలి పోటీలు తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో 30మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. డా.డి. లక్ష్మ నరసింహం, రోజ్ మేరీ తదితరులు ఉన్నారు.

# చిగురుమామిడి మండల సర్పంచ్ ల ఫోరం ఎన్నిక

అధ్యక్షుడిగా మార్క రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి గా బోయిని రమేష్





**అక్షర విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని మండల సర్పంచుల ఫోరం ను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మార్క రాజ్ కుమార్ గౌడ్ (కొండాపూర్), ఉపాధ్యక్షులుగా గోగూరి లక్ష్మ (సీతారాంపూర్), ప్రధాన కార్యదర్శిగా బోయిని రమేష్ (ముదిమాణిక్యం) కార్యదర్శులుగా అల్లెపు సంపత్ (రేకొండ),గూళ్ల రజిత(నవాబ్ పేట), కోశాధికారిగా అలువాల శంకర్ (ఉల్లంపల్లి) ను ఎన్నుకున్నారు.ఎన్నికైన సభ్యులకు పలువురు రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు

# సమ్మె సెగ.. కాగజ్ నగర్ మున్సిపల్ ఆఫీస్కు తాళం






**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల సమ్మె ఉధృతమవుతోంది. బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ 18 రోజులుగా వారు నిరసన తెలుపుతున్నారు. ఐదు రోజులుగా కార్యాలయానికి తాళం వేయడంతో పాలనా వ్యవహారాలు పూర్తిగా నిలిచిపోయాయి. వేతనాలు ఇచ్చే వరకు విధులకు హాజరయ్యేది లేదని కార్మికులు భీష్మించుక కూర్చున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని జనం కోరుతున్నారు.

# సీఎం కప్ 2025-26క్రీడాజ్యోతి ర్యాలీ







**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలో సీఎం కప్ 2025 26 ద్వారా నిర్వహించబోయే క్రీడలకు సీఎం కప్ క్రీడజ్యోతి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ క్రీడాజ్యోతి ర్యాలీలో ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గండ్ర సత్యనారాయణరావు పాల్గొని గణపురం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడాజ్యోతిని వెలిగించి గణపురం మార్కెట్ సమీపం వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు గణపురం మండలంలోని క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఈ క్రీడాజ్యోతి ర్యాలీని విజయవంతం చేశారు. ఈ క్రీడా ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కప్ 2025 26 క్రీడల్లో యువత పాల్గొని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి, జిల్లా స్థాయికి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల్లో ప్రతిభ కనబరిచి యువత మంచి భవిష్యత్తును కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మ,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు,హ్యాండ్ బాల్ జనరల్ సెక్రెటరీ కన్నెబోయిన కుమార్ యాదవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్,గణపురంగ్రామపంచాయతీ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాసులు, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, పీటీలు, పీ డీలు, యువ క్రీడాకారులు పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిచ్కుంద పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి విట్టల్ రెడ్డి

రికార్డుల పరిశీలన, పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఆదేశం



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి గురువారం సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్సై మోహన్ రెడ్డికి ఆదేశించారు. స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణయే ధ్యేయంగా పోలీసు అధికారులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరు నిధుల పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజలకు సేవలందించాలని తెలిపారు. మండలంలో శాంతి భద్రతకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకోవాలన్నారు.

# బలన్‌పూర్‌లో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు ఉప సర్పంచ్ గొల్లేన రాజేందర్ ప్రశంసనీయం





**అక్షర విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని గిర్నూర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గొల్లేన రాజేందర్ గ్రామాభివృద్ధిలో విశేష కృషి చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్నారు. వేసవి కాలంలో నీటి ఎలాంటి లోటు లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలుగా బలన్‌పూర్ గ్రామంలో బోర్‌వెల్ ఏర్పాటు చేయించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు రాకుండా ముందుగానే చేపట్టిన ఈ చర్యలకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఉప సర్పంచ్ గొల్లేన రాజేందర్‌కు అభినందనలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సమయోచిత నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ గేడం పాండురంగ్, మహాజన్ మేస్రం ఖండే రావ్, దేవరి పెందూర్ నాందేవ్, నాగోరావ్, శంబు, తులసిరాం, ప్రకాష్, నగేష్, రాందుత్ తదితరులు పాల్గొన్నారు.

# సైనసైటిస్ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయొద్దు

మెడికవర్ హాస్పిటల్స్ ఈఎన్‌టీ సర్జన్ డా. అలోక్



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** ప్రస్తుత కాలంలో వాతావరణ మార్పులు, కాలుష్యం, దుమ్ము, అలర్జీలు పెరగడం వల్ల సైనసైటిస్ సమస్య అనేక మందిని వేధిస్తున్నట్లు నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ ఈఎన్‌టీ సర్జన్ డా. అలోక్ తెలిపారు. సైనసైటిస్ అనేది ముక్కులో ఉన్న సైనస్ గుహల్లో ఇన్ఫెక్షన్ లేదా వాపు ఏర్పడడం వల్ల వచ్చే వ్యాధి అన్నారు. దీని కారణంగా ముక్కు బ్లాక్ అవడం, ముక్కులో నుండి నీరు కారడం, తలనొప్పి, ముఖ భాగంలో నొప్పి, కళ్ల చుట్టూ వాపు, గొంతు నొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. కొంతమందిలో దీర్ఘకాలంగా కొనసాగితే నిద్రలేమి, అలసట కూడా ఏర్పడుతుందన్నారు. సైనసైటిస్‌కు ప్రధాన కారణాలుగా జలుబు పూర్తిగా నయంకాకపోవడం, అలర్జీలు, పొగతాగడం, ధూళి?కాలుష్యానికి ఎక్కువగా గురికావడం, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి అంశాలు ఉన్నాయని వివరించారు. ప్రారంభ దశలో సరైన వైద్య చికిత్స తీసుకుంటే సైనసైటిస్‌ను పూర్తిగా నియంత్రించవచ్చని చెప్పారు. సైనసైటిస్ చికిత్సలో మందులతో పాటు అవసరమైతే ఆధునిక ఎండోస్కోపిక్ శస్త్రచికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్వయంగా మందులు వాడటం లేదా నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సైనసైటిస్ నివారణకు పరిశుభ్రత పాటించడం, ధూళి ఉన్న ప్రాంతాల్లో మాస్క్ ధరించడం, చల్లని పానీయాలను తగ్గించడం, అలర్జీ కారకాలను దూరంగా ఉంచడం, జలుబు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించడం ఎంతో అవసరమని డా. అలోక్ సూచించారు. సైనసైటిస్ సంబంధిత లక్షణాలు కనిపించిన వెంటనే అర్హత కలిగిన ఈఎన్‌టీ వైద్యులను సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ గురువారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అగ్ని మాపక శాఖ అధికారి శంకర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మేడారం జాతరకు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు ఆహ్వానం







ఆహ్వాన పత్రిక అందజేసిన రాష్ట్ర మంత్రులు

సీతక్క,కొండా సురేఖ

రాష్ట్ర మహిళా మంత్రులకు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆత్మీయ పలకరింపు.

**అక్షర విజేత గజ్వేల్:** రాష్ట్ర దేవదాయ ధర్మదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,పంచాయతీ రాజ్,మహిళా మరియు శిశు సంక్షమ శాఖల మంత్రి దనసరి సీతక్క గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవెల్లి కెసిఆర్ ఫామ్ హౌస్ తన నివాసంలో ప్రధాన ప్రతిపక్ష నేత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ సాదర ఆహ్వానం పలికారు.మరికొద్ది రోజుల్లో,ఈ నెల 28న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న సందర్భంగా,జాతరను సందర్శించాల్సిందిగా కోరుతూ కేసీఆర్ ను ప్రభుత్వం తరపున వారు ఆహ్వానించారు.ఈ సందర్భంగా,శాలువాకప్పి ఆహ్వాన పత్రికను అందజేసిన మంత్రులు మేడారం ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ శోభమ్మ దంపతులు,వారిని పసుపు కుంకుమ వస్త్రాలు,తాంబులాలతో సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు.కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందు స్వీకరించిన మహిళా మంత్రులు,కాసేపు పరస్పర యోగక్షమాలు,ఇష్టాగోష్టి అనంతరం మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు.

# రోడ్డు ప్రమాదాలకు చెక్



కరీంనగర్ సీపీ గౌష్ ఆలం



**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక. రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతాయుతంగా పాటించి నప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2026 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**రోడ్డు భద్రతపై బహుముఖ వ్యూహం:**

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు పోలీసు శాఖ తరపున ఒక బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల మరియు చొప్పదండి వెళ్లే ప్రధాన మార్గాల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న బ్లాక్ స్పాట్లను,గుర్తించామని అక్కడ ప్రత్యేక నిఘా మరియు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

**అరైవ్ అలైవ్-డిఫెన్సివ్ డ్రైవింగ్:**

రాష్ట్ర డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్ఫ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని సీపీ తెలిపారు. వాహనదారులు తమ పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే డిఫెన్సివ్ డ్రైవింగ్, పద్ధతిని అలవరచుకోవాలని, ఇది ప్రమాదాల నుండి రక్షంచే తారకమంత్రం వంటిదని ఆయన పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం మరియు రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి కారణాలే ప్రధానంగా మరణాలకు దారితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం:**

ఇదే వేదికపై సీపీ గౌష్ ఆలం పెరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అత్యాశ, భయం మరియు అవగాహనా లేకపోవడం వలన అనేక సైబర్, ఫైనాన్సియల్ ఫ్రాడ్ లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ యోధులుగా మారి తమను తాము కాపాడుకోవాలని కోరారు.

**ప్రజలు గమనించాల్సిన ముఖ్య అంశాలు:**

మోసపూరిత మార్గాలు: ఫిషింగ్ లింకులు, నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు, లోన్ యాప్‌ల వేధింపులు మరియు సోషల్ మీడియా మార్ఫింగ్ ఫోటోల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

ముఖ్య సూచనలు: బలమైన పాస్‌వర్డ్‌లు వాడాలి. అపరిచితులకు ఓటిపి లేదా పాస్‌వర్డ్‌లు చెప్పకూడదు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదు. సాఫ్ట్‌వేర్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలి.

**సైబర్ మోసం జరిగితే ఏం చేయాలి?**

ఒకవేళ ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారిన పడితే, ఆందోళన చెందకుండా వెంటనే ఈ క్రింది చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు: వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేయాలి. www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేయించి, ఆధారాలను స్క్రీన్ షాట్లు,భద్రపరుచుకోవాలి. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ , ఏసీపీ లు విజయకుమార్, రమేష్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ లతో పాటు పోలీస్ అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఐసి కార్యాలయంలో పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన సదస్సు





**అక్షర విజేత, మేడ్చల్ కలెక్టరేట్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని ఈసీఐఎల్ లో భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ అభివృద్ధి మరియు సులభతర కార్యాలయం డిఎఫ్ఓ, హైదరాబాద్,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని ఇ సి ఐ ఎల్ ఎన్ఎస్ఐసి జోనల్ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకత అభివృద్ధి, మార్కెటింగ్, ఎంఎస్ఎంఈ పథకాలు, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌పై లబ్ధిదారులను చేర్చడం, మరియు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్‌తో కలిసి క్యూఆర్ కోడ్ జనరేషన్ వంటి అంశాలపై సెషన్‌లు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది లబ్ధిదారులు హాజరయ్యారు, మరియు ఈ సందర్భంగా 110 మంది లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ జనరేషన్ విజయవంతంగా పూర్తి చేయబడింది.జాయింట్ డైరెక్టర్ మరియు కార్యాలయ అధిపతి సి. ఎస్. ఎస్. రావు తన ప్రసంగంలో, పీఎం విశ్వకర్మ పథకం యొక్కప్రయోజనాలను లబ్ధిదారులకు వివరించారు మరియు తమ ఉత్పత్తుల బ్రాండింగ్ మరియు ప్రచారంపై జ్ఞానాన్ని పొందడానికి ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని వారిని కోరారు.ఎన్ఎస్ఐసి జోనల్ కార్యాలయం జనరల్ మేనేజర్ వి. సురేష్ బాబు, ఎన్ఎస్ఐసి యొక్క వివిధ కార్యకలాపాలు మరియు సహాయక సేవల గురించి పాల్గొన్నవారికి వివరించారు మరియు అందించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారిని ప్రోత్సహించారు.లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కెనరా బ్యాంక్ సి. శివప్రసాద్, బ్యాంకింగ్ విధానాలను వివరించారు మరియు పీఎం విశ్వకర్మ పథకం కింద రుణ ప్రయోజనాలను పొందాలని లబ్ధిదారులకు సలహా ఇచ్చారు. అలాగే లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడానికి మరియు వాటిని పరిష్కరించడానికి ఒక బహిరంగ చర్చా కార్యక్రమం కూడా నిర్వహించబడింది.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఎమ్మెల్యే ధన్ పాల్ నివాసం







**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి:** అయ్యప్ప నామస్మరణతో ఎమ్మెల్యే ధన్ పాల్ నివాసం మార్మోగింది. నగరంలోని మిర్చికంపౌండ్ లోని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దంపతులు, వారి కుటుంబ సభ్యులు నిర్వహించిన పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా??కన్నుల పండుగగా జరిగింది. ఎమ్మెల్యే స్వస్థలం కిసాన్ వేర్ హౌస్ వేదికగా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహోత్సవాన్ని" బ్రహ్మశ్రీ బల్యపల్లి సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా??కన్నుల పండుగగా నిర్వహించారు. పడిపూజ కోసం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కిసాన్ వేర్ హౌస్ లో వారి తనయుడు ధన్ పాల్ ప్రణయ్ కుమార్ ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు. బల్యపల్లి సుబ్బారావు గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో హిందూ ధర్మ పరిరక్షణ కోసం పాటు పడే నాయకులు దొరకడం మన అదృష్టమన్నారు. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యేకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ భారతీయ హైందవ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపరమని ముఖ్యంగా సంస్కారం,సేవ,పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లలాంటివన్నారు. ఈ విలువలన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడుస్తుందన్నారు.

# వృద్ధులకు త్వరలోనే పెన్షన్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వృద్ధులకు త్వరలోనే పెన్షన్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గుర్తు చేశారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ వద్ద గల నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన నేపథ్యంలో పేదలకు తోడుగా వివిధ సంక్షమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అప్పులు చేసి తెలంగాణను దివాళా తీసిందని విమర్శించారు. మహిళల ఆర్థిక శక్తివంతతకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ లక్ష్యం కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమేనన్నారు.ఇందిరామహిళా శక్తి కింద డ్రాక్వా గ్రూపులు సిండికేట్‌గా ఏర్పడి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తే నెలకు రూ.70,000 ఆదాయం వచ్చే అవకాశమున్నట్లు వివరించారు. రైతును రాజును చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులకు ఉచిత కరెంట్, రైతుభరోసా, రుణమాఫీ వంటి పథకాలు కొనసాగుతున్నాయన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో సంక్షమ పథకాలు లేకపోవడం ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాముడి పేరు తెరపైకి తెచ్చి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో ఆస్తుల పంచాయతీ నడుస్తోందని, కుటుంబ విభేదాలు బయటపడటం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సిబ్బంది పాల్గొన్నారు.



# మెంతులను ఇలా వాడారంటే..100 ఏళ్లు మీ గుండె సేఫ్..! తప్పక తెలుసుకోండి..







మెంతులతో ఆరోగ్యానికి అనేక లాభాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అనేక వైద్య పరిశోధనలు సైతం మెంతులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నాయి.. ముఖ్యంగా రాత్రి పూట నీళ్లల్లో నానబెట్టిన మెంతి నీరు ఉదయాన్నే తీసుకుంటే ఫలితాలు అధికంగా ఉంటాయట. అయితే, మెంతులను తినేందుకు ఇంతకంటే మెరుగైన, శక్తివంతమైన పద్ధతి మరొకటి ఉందని చెబుతున్నారు. అదేంటంటే.. మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల అమోఘమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని చెబుతున్నారు. ఆ సీక్రెట్స్ ఏంటో తెలియాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్ళిందే..ఉదయాన్నే ఖాళీ కడుపుతో గ్లాసుడు మెంతి నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఇది ఫాలో అవుతున్నారు కూడా. పరగడుపునే ఈ నీటిని తీసుకోవటం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ లో ఉంటాయి. బరువు తగ్గడానికి కూడా హెల్ప్ అవుతుంది. అయితే పోషకాహార నిపుణుల ప్రకారం.. అదే మెంతులను నెయ్యిలో వేయించి పాలలో కలుపుకుని తీసుకోవడం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయని చెబుతున్నారు.

సాధారణంగా మెంతులు చేదుగా ఉంటాయి. కానీ వాటిని నెయ్యిలో దోరగా వేయించడం వల్ల ఆ చేదుదనం చాలా వరకు తగ్గిపోతుందట. పైగా వీటికి చక్కటి సువాసన వస్తుంది. ఇలా వేయించిన మెంతులకు మంచి రుచి పెరగడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని చెబుతున్నారు. మెంతులలో మంచి ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీనిని నెయ్యితో వేయించినప్పుడు నెయ్యిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. ఇది మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వేయించిన మెంతులను పాలలో కలపడం వల్ల ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. మెంతులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. నెయ్యితో కలిపి తీసుకున్నప్పుడు ఈ గుణం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మెంతులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. నెయ్యితో కలిసినప్పుడు ఇవి రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ ను నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. వేయించిన మెంతులు పాలతో కలపడం వల్ల అదనపు ప్రయోజనాలు అందుతాయి. పాలు కడుపులో మంట, అసౌకర్యం వంటి సమస్యలను తగ్గించి ఉపశమనాన్ని కలిగిస్తాయి. మెంతులు పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తే, పాలు కడుపుకు చల్లదనాన్నిస్తాయి. ఈ రెండింటి కలయిక జీర్ణవ్యవస్థకు ఒక వరం లాంటిది. ఈ మిశ్రమం శరీరంలో పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది. ఇందుకోసం ఒక టీస్పూన్ మెంతులను కొద్దిగా నెయ్యిలో దోరగా వేయించి, వాటిని ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో కలుపుకుని రాత్రి పడుకునే ముందు లేదా ఉదయం తాగవచ్చు.

# రాత్రిపూట ఇలాంటి లక్షణాలు కనిపిస్తే బీ అలర్ట్ మీ కిడ్నీలు డేంజర్‌లో ఉన్నట్టే..!



రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. మన శరీరాన్ని శు భ్రంగా ఉంచడానికి పనిచేసే మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే.. దాని ఎఫెక్ట్ రాత్రిపూట స్పష్టంగా కనిపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట మన శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలు మన మూత్రపిండాలు ఆరోగ్యంగా లేవని చెప్పటానికి సంకేతాలు అంటున్నారు. అలాంటి లక్షణాల గురించి మనం తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే..ఒక్కోసారి మనం చేసే చిన్న నిర్లక్ష్యంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. కిడ్నీలు సరిగ్గా పనిచేసినప్పుడే మనం ఆరోగ్యం ఉండేందుకు దోహదపడుతుంది. లేదంటే..ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటున్నారు నిపుణులు. మీ కిడ్నీ సమస్యల్లో ఉందని చెప్పే కొన్ని సంకేతాలను ఇక్కడ చూద్దాం..

మీరు ఉదయం లేదా అర్ధరాత్రి నిద్ర లేచినప్పుడు మీ కాళ్ళు వాపుగా ఉంటే జాగ్రత్తగా ఉండాలని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారను. ఎందుకంటే..మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని అంటున్నారు. రాత్రిపూట మేల్కొని తరచుగా బాత్రూమ్‌కు వెళ్లాల్సి రావడం కూడా సాధారణ విషయం కాదని అంటున్నారు. రెండు నుండి మూడు గంటలకు లేస్తుంటే, మూత్రపిండాలు సామర్థ్యాన్ని కోల్పోతున్నాయని సంకేతం కావచ్చు అంటున్నారు. రాత్రి బాగా నిద్రపోయినా మీరు రోజంతా తల తిరుగుతున్నట్లు, నిరంతరం అలసిపోయినట్లు, నీరసంగా ఉన్నట్లు అనిపిస్తే మీ మూత్రపిండాలు మీ శరీరం నుండి టాక్సిన్స్ తొలగించలేకపోతున్నాయని అర్థం.

మూత్రపిండాలు తమ పనిని చేయడంలో విఫలమైనప్పుడు శరీరంలో ద్రవం పేరుకుపోతుంది. ఇది ఊపిరితిత్తులకు చేరుతుంది. నిద్రలో ఈ సమస్య గుర్తించదగినదిగా మారుతుంది. రాత్రి నిద్ర లేస్తే.. విశ్రాంతి లేకపోవడం, నిద్రపోవడంలో ఇబ్బంది, తరచుగా మేల్కొవడం, నిద్ర నాణ్యత సరిగా లేకపోవడం వంటివి మూత్రపిండాల సంబంధిత సమస్యకు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. నిద్రలో తరచుగా కండరాల నొప్పులు, ఆకస్మిక కుదుపులు అలసటను మాత్రమే సూచిస్తాయి. అవి కాల్షియం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మూత్రపిండాల వైఫల్యం వల్ల సంభవించవచ్చు. ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

# పైనాపిలే కదా అని తీసిపారేయకండి.. ప్రయోజనాలు తెలిస్తే షాకవుతారు!



ఫైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఫైనాపిల్ పండు, జీర్ణక్రియకు సహాయం చేయడం నుండి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అలాగే, ఈ పండులో విటమిన్ సి, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. పరిశోధనలన్నీ క్యాన్సర్‌తో పోరాడటానికి, మీ చర్మం మెరుపును పెంచడంలో ఇది ఉపయోగపడుతుందని వెల్లడిస్తున్నాయి. దాని మరిన్ని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

## పైనాపిల్ ప్రయోజనాలు ఏమిటి?

విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా: పైనాపిల్ పండులో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం రోజువారీ పనితీరుకు అవసరం. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ ఫుడ్ సైన్సెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం, పైనాపిల్స్‌లో ఫైబర్, పొటాషియం, కాల్షియం కూడా తగిన మొత్తంలో ఉంటాయి. అందుకే దీన్ని తీసుకోవడం చాలా మంచిది. పైనాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి: మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో యాంటీఆక్సిడెంట్లు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కణాల నష్టంతో పోరాడుతుంది. అలాగే తీవ్రమైన వ్యాధుల నుండి రక్షిస్తుంది. అందుకే మీరు మీ ఆహారాన్ని మరింత ఆరోగ్యవంతంగా మార్చుకోవడానికి ఈ పండును తినవచ్చు. జీర్ణక్రియలో సహాయాలు: పైనాపిల్ పండు మరొక ప్రయోజనం ఏమిటంటే ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది: పైనాపిల్ ఫైబర్ గొప్ప మూలం. ఇది మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి పైనాపిల్ పండు మంచి ఔషధం.

క్యాన్సర్ నివారించవచ్చు: పైనాపిల్ తినడం వల్ల క్యాన్సర్ నివారించవచ్చు. ఎందుకంటే చాలా క్యాన్సర్లు ఆక్సీకరణ ఒత్తిడి వల్ల వస్తాయి. పైనాపిల్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించే గుణం ఉంది. తద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందుకే క్యాన్సర్ చికిత్సకు కూడా దీన్ని ఉపయోగిస్తారని అధ్యయనం చెబుతోంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: పైనాపిల్ శరీరంలో మంటను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. నొప్పిని తగ్గించే లక్షణాలు: పైనాపిల్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున, ఇది నొప్పిని తగ్గిస్తుంది. ఫుడ్స్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ఆర్థరైటిస్ వల్ల కలిగే నొప్పికి చికిత్స చేయడానికి పైనాపిల్ మంచిదని పేర్కొంది. ఇది వెన్నునొప్పిని కూడా తగ్గిస్తుంది. ఇది ఋతు నొప్పిని కూడా తగ్గిస్తుంది. కానీ ఋతు చక్రం మొదటి మూడు రోజులలో తీసుకోవాలి. ఆరోగ్యకరమైన చర్మం మీ సొంతం అవుతుంది: పైనాపిల్ మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులోని విటమిన్ సి ముడుతలను తగ్గిస్తుంది. ఇది చర్మానికి హానిని కూడా నివారిస్తుంది. దీన్ని తీసుకోవడం వల్ల ముఖంలో మెరుపు పెరుగుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించండి.

# ఘనంగా మాజీ ఎంపీపీ కరుణ జన్మదిన వేడుకలు

## దేవాలయంలో ప్రత్యేక పూజలు




**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మాజీ, ఎంపీపీ కరుణ ప్రసాద్ జన్మదిన దిన వేడుకలు ఘనగా నిర్వాంచరు గురువారం బషీరాబాద్ మాడలకేంద్రంలో మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అభిమానులు శ్రేయోభిలాషులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు అలాగే పుట్టినరోజు సందర్భంగా సాయిబాబా దేవాలయంలో మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు

# కన్నెపల్లిలో గంజాయి పట్టివేత ముగ్గురిపై కేసు




**అక్షర విజేత బెల్లంపల్లి :** కన్నెపల్లి సబ్‌స్టేషన్ వద్ద వాహనాల తనిఖీల్లో పోలీసులు గంజాయిని పట్టుకున్నారు. ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వచ్చిన ఇద్దరిని తనిఖీ చేయగా వారి వద్ద 20 గ్రాముల గంజాయి లభ్యమైంది. వారు చింతపూడి గ్రామానికి చెందిన సుందిళ్ల ప్రభాకర్ (22), లింగాల గ్రామానికి చెందిన రౌతు మారుతి (25)గా గుర్తించారు. విచారణలో గంజాయిని బెల్లంపల్లి రాడగంబాల బస్తీకి చెందిన పిడుగురాళ్ల చందర్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. దీంతో చందర్‌ను అదుపులోకి తీసుకుని సోదా చేయగా అతని వద్ద 100 గ్రాముల గంజాయి దొరికింది. ముగ్గురిపై కేసు నమోదు చేశారు. గంజాయి సేవనము, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తాండూర్ సీఐ దేవయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు సీఐ దేవయ్య కన్నెపల్లి ఎస్ఐ కె. భాస్కర రావు, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పోలీసులు సంక్రాంతి సెలవుల్లో ఇళ్ల భద్రతపై అవగాహన




**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రజల ఇళ్లు ఖాళీ అవుతాయని గుర్తించిన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ అధికారులు దొంగతనాల నివారణకు చర్యలు చేపట్టారు. స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆటోలో మైక్ సెట్ అమర్చి ఇళ్ల భద్రతపై సలహాలు, సూచనలు ఇస్తూ తిప్పుతున్నారు.ముఖ్య సూచనలు ఇంటిని లాక్ చేసి వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్ లేదా బీట్ అధికారికి సమాచారం ఇవ్వండి. తలుపులు, కిటికీలు బాగా లాక్ చేయండి; విలువైన వస్తువులు సేఫ్‌లో ఉంచండి. పక్కింటివారికి ఇంటి భద్రత అప్పగించండి. సోషల్ మీడియాలో ఊరెళ్తున్న విషయం పోస్ట్ చేయవద్దు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేయండి.ప్రజల సహకారంతో దొంగతనాలు నివారిస్తామని పోలీసులు తెలిపారు.

# పార్టీ మారుతునట్లు వస్తున్న పుకార్లు అవాస్తవం

## బోయిని రమేష్ ముదిమాణిక్యం సర్పంచ్



**అక్షర విజేత: చిగురుమామిడి :** తను పార్టీ మారుతున్నట్టు వస్తున్నా పుకార్లు అవాస్తవం అని చిగురుమామిడి మండల ప్రజలకు ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ తెలిపారు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎన్నిక వరకే తన ప్రకటన పరిమితం అని అన్నారు.పార్టీ మారుతరనే దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నానని తెలిపారు. సర్పంచుల సమస్యలపై మండల అధ్యక్షుడు విషయంలో నేను ప్రధాన కార్యదర్శిగా సర్పంచుల కోసం నా వంతు కృషి చేస్తానన్నారు అంతేకానీ భారత రాష్ట్ర సమితిని వదిలి వేరే పార్టీలో చేరే ఆలోచన తనకు లేదని తెలిపారు

# తప్పిదాలకు తావు లేకుండా పక్కాగా తుది ఓటరు జాబితా

## కలెక్టర్ ఇలా త్రిపాఠి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావు లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,కమిషనర్ శ్రావణి, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 12వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్క ఓటు కూడా ఎంతో కీలకం అయినందున, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదే సమయంలో బోగస్ ఓటర్లకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. ఉద్దేశ్యపూర్వకంగా, నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ అనవసర తప్పిదాలకు తావు కల్పిస్తే, సంబంధిత బూత్ లెవెల్ అధికారులను, సూపర్వైజర్లను, ఇతర అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని అన్నారు. తుది జాబితా వెలువరించడానికి ముందే సవరించిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను ర్యాండమ్ గా చెక్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవసరమైతే రెవెన్యూ అధికారుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. పారదర్శకతను పాటిస్తూ, అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని,ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో తహసిల్దార్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్క ఏడాదిలోనే ఎన్ని లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయో తెలుసా? కంపెనీలతో పాటే దేశానికి లాభమేంటంటే?



2025లో గ్రామీణ భారత్‌లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు జరిగాయి, ఇది బలమైన ఆర్థిక వ్యవస్థను సూచిస్తుంది. వ్యవసాయ ఆదాయం పెరగడం, మంచి పంటలు రైతుల కొనుగోలు శక్తిని పెంచాయి. మహీంద్రా వంటి కంపెనీలు అధిక లాభాలు పొందాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామీణ భారత్ గ్రాఫ్ వేగంగా మారుతోంది, దాని ప్రత్యక్ష ప్రభావం ట్రాక్టర్ మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. 2025లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గతంలో కంటే బలంగా మారుతున్నాయని సూచిస్తున్నాయి. వ్యవసాయ ఆదాయం, మెరుగైన పంటలు, నగదు ప్రవాహం రైతుల విశ్వాసాన్ని పెంచడమే కాకుండా ట్రాక్టర్ కంపెనీలకు, వాటి అనుబంధ స్టాక్‌లకు కూడా ప్రోత్సాహాన్ని అందించాయి. ఖీూణూ డేటా ప్రకారం.. 2025 క్యాలెండర్ సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 9.97 లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. ఈ సంఖ్య 2024తో పోలిస్తే 11 శాతానికి పైగా పెరుగుదలను సూచిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పంట పరిస్థితులు మెరుగుపడుతున్న సమయంలో రైతుల కొనుగోలు శక్తి పెరిగిన సమయంలో ఈ అమ్మకాలు జరిగాయి. ట్రాక్టర్లకు డిమాండ్ పెరగడానికి అతిపెద్ద కారణం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితి బలోపేతం కావడం. ఖరీఫ్ పంట బాగా ఉండటం, వాతావరణం అనుకూలంగా ఉండటం, జలాశయాల్లో నీరు పుష్కలంగా ఉండటం వల్ల రబీ పంటలు నాటడానికి ప్రోత్సాహం లభించింది. దీనివల్ల రైతులకు నగదు అందింది, పెద్ద వ్యవసాయ పరికరాల కొనుగోలు పెరిగింది. అందుకే ట్రాక్టర్ మార్కెట్లో డిమాండ్ సంవత్సరం చివరి నాటికి మరింత పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ మార్కెట్లో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంది. 2025లో కంపెనీ అత్యధిక ట్రాక్టర్లను విక్రయించి, దాదాపు 24 శాతం మార్కెట్ వాటాను చేరుకుంది. స్వరాజ్ ట్రాక్టర్లు, ఇంటర్నేషనల్ ట్రాక్టర్లు కూడా అగ్రశ్రేణి ఆటగాళ్లలో ఉన్నాయి. సాళీజు, ఎస్కార్ట్స్ కుబోటా, జాన్ డీర్ ఇండియా, ఐషర్ ట్రాక్టర్లు కూడా బలమైన అమ్మకాలను నమోదు చేశాయి.

### స్టాక్ మార్కెట్ కూడా లాభపడుతోంది

ట్రాక్టర్ అమ్మకాలు స్టాక్ మార్కెట్‌లో కూడా ప్రతిబింబిస్తున్నాయి. గ్రామీణ భారతదేశంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న కంపెనీల షేర్లపై పెట్టుబడిదారులు ఆసక్తిని పెంచుకున్నారు. బలమైన అమ్మకాలు, మెరుగైన మార్జిన్లు, భవిష్యత్ వృద్ధి అంచనాలు ఈ స్టాక్‌లకు మద్దతు ఇచ్చాయి. గత మూడు నెలల్లో కంపెనీ పనితీరును పరిశీలిస్తే, దాని షేర్లు 6.14 శాతం లాభపడ్డాయి. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.3,724 వద్ద ట్రేడవుతున్నాయి. ఇంకా గత మూడు నెలల్లో ఐషర్ మోటార్స్ స్టాక్ 8.5 శాతం రాబడిని ఇచ్చింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.7,551 వద్ద ట్రేడవుతున్నాయి.

# నీళ్లు, పాల కంటే పెట్రోల్ వెరీ చీప్.. లీటర్ వాటర్ బాటిల్ ఎంతో తెలిస్తే అవాక్కవడం పక్కా.. ఎక్కడంటే..?

ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశం.. కానీ అక్కడ లీటరు పెట్రోల్ కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువ. ఒకప్పుడు సిరిసంపదలతో తులతూగిన దేశం, నేడు తిండి కోసం చెత్తకుప్పలను వెతుక్కునే స్థితికి ఎలా చేరింది..? అసలు వెనిజులా ఎందుకు కుప్పకూలింది? మదురో పతనం వెనుక ఉన్న అసలు కారణాలేంటి అనేది తెలుసుకుందాం.. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశం, ఒకప్పుడు లాటిన్ అమెరికాలోనే అత్యంత సంపన్నమైన దేశంగా వెలుగొందిన వెనిజులా నేడు తీవ్ర సంక్షోభంలో ఉంది. అధ్యక్షుడు నికోలస్ మదురో అరెస్టుతో ఆ దేశంలో 13 ఏళ్ల సుదీర్ఘ పాలన అకస్మాత్తుగా ముగిసింది. అయితే ఈ రాజకీయ మార్పు వెనుక దశాబ్దాల కాలపు ఆర్థిక విధ్వంసం, ఆకలి కేకలు, అణచివేత దాగి ఉన్నాయి. వెనిజులా ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. అక్కడ నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్నాయి. ఆశ్చర్యకరంగా.. లీటరు పెట్రోల్ ధర కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువగా ఉంది.

### రేట్లు ఇలా

**పెట్రోల్ 1 లీటరు రూ. 45.10**
**పాలు 1 లీటరు రూ. 160.60**
**వాటర్ బాటిల్ ఉ రూ. 223.70**
**వంట నూనె ఉ రూ. 315 ఉ 405**

చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నా.. అమెరికా ఆంక్షలు, సరఫరా గొలుసు దెబ్బతినడంతో స్వచ్ఛమైన తాగునీరు అక్కడ ఒక విలాసవంతమైన వస్తువుగా మారిపోయింది.

### ఆర్థిక పతనానికి కారణాలేంటి?

నికోలస్ మదురో నాయకత్వంలో వెనిజులా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి: చమురుపై అతిగా ఆధారపడటం: వ్యవసాయం, తయారీ రంగాలను విస్మరించి కేవలం చమురుపైనే దేశం ఆధారపడింది. 2010లో చమురు ధరలు పడిపోవడంతో ఆదాయం ఒక్కసారిగా ఆగిపోయింది. పతనం: ప్రభుత్వ చమురు సంస్థ ౧ాణఖూూ




రాజకీయాకరణకు గురైంది. నైపుణ్యం లేని విధేయులకు పదవులు ఇవ్వడం, నిర్వహణ లోపం వల్ల ఉత్పత్తి భారీగా క్షీణించింది. అధిక ద్రవ్యోల్బణం: ఆదాయం లేక ప్రభుత్వం విచ్చలవిడిగా కరెన్సీని ముద్రించింది. దీనివల్ల బొలివర్ కరెన్సీ విలువ సున్నాకి పడిపోయింది. 2021లో ప్రభుత్వం కరెన్సీ నోట్లపై ఏకంగా ఆరు సున్నాలను తొలగించాల్సి వచ్చింది. ఒక కిలో చికెన్ కొనాలన్నా సంచులతో డబ్బులు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ఆకలి చావులు ఉ సామూహిక వలసలు

2021 నాటి నివేదికల ప్రకారం.. వెనిజులాలో 94శాతం జనాభా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. ఆహారం దొరకక ప్రజలు చెత్త కుప్పల్లో వెతుక్కునే దుస్థితి నెలకొంది. ఈ కష్టాలు భరించలేక దాదాపు 60 లక్షల మంది ప్రజలు కొలంబియా, బ్రెజిల్ వంటి పొరుగు దేశాలకు వలస వెళ్ళిపోయారు. ఇది ఆధునిక చరిత్రలోనే అతిపెద్ద మానవతా సంక్షోభాలలో ఒకటిగా నిలిచింది.

### వివాదాలు.. అణచివేత

2013లో హ్యూగో చావెజ్ మరణం తర్వాత పగ్గాలు చేపట్టిన మదురో, అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజాస్వామ్య విలువలని తుంగలో తొక్కారనే విమర్శలు ఉన్నాయి. 2018, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని అంతర్జాతీయ సమాజం మదురో ప్రభుత్వాన్ని గుర్తించడానికి నిరాకరించింది. ప్రతిపక్షాలను అణచివేయడం, మీడియాపై ఆంక్షలు విధించడం ఆయన పాలనలో సర్వసాధారణంగా మారాయి. అమెరికా దళాల చేతిలో మదురో చిక్కడంతో వెనిజులాలో ఒక చీకటి అధ్యాయం ముగిసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం, ప్రజల ఆకలి తీర్చడం ఇప్పుడు రాబోయే నాయకత్వానికి ఉన్న అతిపెద్ద సవాలు.

# పండగ వేళ అందనంత స్థాయికి నాటుకోడి ధరలు.. కేజీ ఎంతో తెలిస్తే షాక్.. రూ.వేలు ఖర్చు పెట్టాల్సిందే



చికెన్ ధరలు తగ్గనంటున్నాయి. ఇప్పటికే బాయిలర్ చికెన్ ధరలు అమాంతం పెరిగాయి. కేజీ చికెన్ ధర రూ.320 వరకు పెరిగాయి. వీటికి పోటీగా నాటుకోళ్ల ధరలు కూడా ఆకాశాన్నంటున్నాయి. పండుగ వేళ ఏకంగా కేజీ నాటుకోడి రూ.2,500 వరకు పెరిగింది. సంక్రాంతి పండుగ వస్తుండటంతో తెలుగు రాష్ట్రాల్లో నాటుగోళ్లకు ఫుల్ డిమాండ్ పెరిగింది. పండుగ సందర్భంగా ప్రజలు మాంసం ఎక్కువ తింటూ ఉంటారు. బాయిలర్ చికెన్ కంటే నాటుకోడి చికెన్ తినేందుకు ఆసక్తి చూపిస్తారు. అలాగే పండుగ సందర్భంగా కనుమ రోజు గ్రామ దేవతలకు నాటుకోళ్లను మొక్కులుగా చెల్లిస్తారు. అలాగే ఇంటికొచ్చే అతిథులకు నాటుకోళ్లతో రకరకాల వంటకలు వడ్డిస్తారు. దీంతో ప్రతీసారి సంక్రాంతి పండుగ సమయంలో నాటుకోళ్లకు బాగా డిమాండ్ ఉండటంతో వీటి ధరలు విపరీతంగా పెరుగుతూ ఉంటాయి. సాధారణ రోజుల్లో కేజీ రూ.వెయ్యి ఉండే నాటుకోడి ధర.. పండుగ సమయాల్లో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఉంటుంది. ఈ సారి చికెన్ రేట్లు పెరగడం, నాటుకోళ్లను పెంచేవారు గ్రామాల్లో తగ్గిపోవడంతో వీటి ధర మరింతగా పెరిగింది.

### కేజీ నాటుకోడి రూ.2 వేలు

ప్రస్తుతం సంక్రాంతి డిమాండ్ దృష్ట్యా కేజీ నాటుకోడి ధర రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు పలుకుతోంది. నాటుకోళ్లను పెంచేవాళ్లు తగ్గిపోవడంతో వీటి ఉత్పత్తి తగ్గిపోయింది. దీని వల్ల డిమాండ్ ఎక్కువగా ఉండటంతో నాటుకోళ్ల ధర భారీగా పలుకుతోంది. కేజీ మటన్ రూ.800 పలుకుతుండగా.. దానికి మించి నాటుకోళ్ల ధర ఉండటం విశేషం. పండక్కి నాటుకోడి మాంసం తినడం ఒక సంప్రదాయంగా భావిస్తారు. ఇక గ్రామాల్లోనే కాదు పట్టణాల్లో కూడా నాటుకోడి ధరలు పెరిగాయి. కేజీ రూ.వెయ్యి వరకు చేరుకుంది. గ్రామాల్లో నాటుకోళ్లు దొరక్కపోవడంతో ఎక్కడ దొరుకుతాయో అని తెలిసినవారిని ఆరా తీస్తున్నారు. పుంజు కంటే పెట్టలను కొనుగోలు చేసేందుకు పోటీ పడుతున్నారు.

### వైరస్ ప్రభావంతో ఎఫెక్ట్

ఇటీవల కోళ్లు వైరస్ బారిన పడి మరణిస్తున్నాయి. నాటుకోళ్లకు కూడా ఈ వైరస్‌లు సోకి మృత్యువాత పడుతున్నాయి. దీంతో పల్లెల్లో కోళ్లను పెంచేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. దీని వల్ల కూడా వాటి రేట్లు పెరుగుతున్నాయి. అటు పండుగ కారణంగా సరఫరా ఎక్కువగా ఉండటంతో బాయిలర్ చికెన్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేజీ స్కిన్‌లెస్ ధర రూ.320గా ఉంది. పండుగ సమయాల్లో రూ.350 వరకు కూడా చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 5 స్టాక్స్‌తో రూ. 4 కోట్లు..! ఉద్యోగంతో పన్లేదిక.. దెబ్బకు తలరాతే మారుతుంది..



స్టాక్ మార్కెట్‌లో ఎక్కువగా నష్టాలే వస్తాయి. అస్సలు దాని జోలికి వెళ్లకపోవడమే మంచిదని అంటుంటారు. అయితే 90 శాతం మంది నష్టపోవడానికి ట్రేడింగ్ వర్సెస్ ఇన్వెస్టింగ్‌పై అవగాహన లేకపోవడం, మల్టీబ్యాగర్ స్టాక్స్‌ను గుర్తించడం, స్టాప్ లాస్ మరవడం లాంటివి ప్రధాన కారణాలు.. స్టాక్ మార్కెట్ అంటేనే చాలామందికి డబ్బు పోతుందనే భయం ఉంటుంది. అయితే లక్ష రూపాయలతో స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి.. సరైన అవగాహనతో లక్షలు, కోట్లు సంపాదించవచ్చునని బిజినెస్ నిపుణులు అంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది డబ్బు కోల్పోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. మార్కెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, సరైన జ్ఞానం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని బిజినెస్ నిపుణుడు గణేష్ కుమార్ అట్లూరి అన్నాడు. స్టాక్ మార్కెట్ అంటే వ్యాపారంపై వ్యాపారం చేయడమని, కంపెనీల వ్యాపారాన్ని మనం అర్థం చేసుకోవాలని సూచించాడు. చాలామంది పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆలోచనతో వచ్చినా, తక్కువ సమయంలోనే రోజువారీ ట్రేడింగ్‌కు మారి భావోద్వేగాలకు లోనవుతారని వివరించాడు. స్టాక్ మార్కెట్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు చాలా ఎక్కువగా ఉంటాయని.. మీరు ఏ పొలిటికల్ లీడర్ లేదా పలువురు సెలబ్రిటీల పోర్ట్‌ఫోలియోలు చూసినా.. అలాగే ఏస్ ఇన్వెస్టర్లను గమనించినా.. వారంతా ఇప్పుడు ధనవంతులుగా మారారు. 20-30 సంవత్సరాల క్రితం కొన్న స్టాక్స్‌ను అట్టిపెట్టుకోవడం ద్వారా ఈ సంపదను సంపాదించారని చెప్పుకొచ్చాడు. ఎణఖీజ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎజూ, టైటాన్, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాంటి స్టాక్స్ కూడా ఒకప్పుడు తక్కువ ధరలో ఉండి, కాలక్రమేణా భారీగా పెరిగాయని చెప్పాడు. స్టాక్ కొనే ముందు, ఆ కంపెనీ, అది పనిచేసే రంగం వృద్ధి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించాడు. బ్యాంకింగ్ రంగం వంటి పెద్ద సెక్టార్లలో వృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నాడు. కోవిడ్ సమయంలో తన కుమార్తె డీమ్యాట్ ఖాతాలోని రూ. 2.75 లక్షల విలువైన స్టాక్స్‌ను(డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్ లాంటివి) అమ్మేయడంతో ఇప్పుడు రూ. 75 లక్షల విలువైన పోర్ట్‌ఫోలియోను కోల్పోయానని అతడు తెలిపాడు. మంచి స్టాక్స్‌ను కొన్నప్పుడు పానిక్ అవ్వకూడదనేది కచ్చితంగా నేర్చుకోవాల్సిన పాఠం అని చెప్పుకొచ్చాడు.

# దేశ +ఇూ వృద్ధి రేటు అంచనాపై SBI సంచలన రిపోర్ట్..! 2026లో ఎలా ఉంటుందో చెప్పేసింది..!




ప్రభుత్వం కొత్త బేస్ ఇయర్‌ను (2022-23) ఆమోదిస్తే,ా26లో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత 7.4 శాతం అంచనాలను మించవచ్చు. ాదీ× ప్రకారం, కొత్త బేస్ ఇయర్‌తో ఇది 7.5 శాతం పైన ఉండవచ్చు. సేవా రంగం ప్రధాన చోదక శక్తిగా నిలుస్తుంది. ప్రభుత్వం కొత్త +ఇూ బేస్ సంవత్సరాన్ని ఆమోదించినప్పుడు, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత అధికారిక అంచనాల కంటే ఎక్కువగా ఉండవచ్చు. ప్రస్తుతం జాతీయ గణాంక కార్యాలయం అంచనా 26కి వాస్తవ +ఇూ వృద్ధి 7.4 శాతంగా ఉంది. ఇదిా25లో 6.5 శాతంగా ఉంది. అంచనాలు స్థూల విలువ ఆధారిత వృద్ధిని 7.3 శాతంగా అంచనా వేస్తుండగా, నామమాత్రపు +ఇూ వృద్ధిని 8 శాతంగా అంచనా వేస్తున్నాయి. బేస్ ఇయర్‌ను 2022-23కి మార్చిన తర్వాత వృద్ధి వేగం వేగవంతం కావచ్చని ాదీ× అంచనా వేసింది. 26లో +ఇూ వృద్ధి 7.5 శాతానికి దగ్గరగా ఉండవచ్చని, కొత్త బేస్ ఇయర్ ప్రవేశపెట్టిన తర్వాత మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. మరిన్ని డేటా, మార్పులను కలిగి ఉన్న రెండవ ముందస్తు అంచనాను ఫిబ్రవరి 27, 2026న విడుదల చేయనున్నట్లు బ్యాంక్ పేర్కొంది. బేస్ ఇయర్‌లో మార్పు కారణంగా వచ్చిన మార్పులను ఈ అంచనాలు ప్రతిబింబిస్తాయని భావిస్తున్నారు. గత ధోరణులను ప్రస్తావిస్తూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (చీూా) +ఇూ వృద్ధి అంచనాల మధ్య వ్యత్యాసం ఎల్లప్పుడూ 20-30 బేసిస్ పాయింట్ల ఇరుకైన పరిధిలో ఉందని నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రకారం.. చీూా ప్రస్తుత వృద్ధి అంచనా 26కి 7.4 శాతం సహేతుకంగా కనిపిస్తుందని, చాలా అంచనాలకు అనుగుణంగా ఉందని పేర్కొంది. ఆదాయ స్థాయిలలో మెరుగుదలలను కూడా నివేదిక హైలైట్ చేసింది, తలసరి జాతీయ ఆదాయం 26లో సంవత్సరానికి రూ.16,025 పెరిగి రూ.247,487కి చేరుకుంటుందని అంచనా వేయబడింది, ఇది వృద్ధి అంచనా వేగాన్ని ప్రతిబింబిస్తుంది. రంగాల వారీగా అంచనాలు వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలలో మందగమనాన్ని సూచిస్తున్నాయి, గత సంవత్సరం 4.6 శాతంతో పోలిస్తేా26లో వృద్ధి 3.1 శాతంగా అంచనా వేయబడింది. సేవల రంగం మొత్తం వృద్ధిని నడిపిస్తుందని అంచనా వేయబడింది, 26లో వృద్ధి 9.1 శాతంగా అంచనా వేయబడింది, ఇది గత సంవత్సరం 7.2 శాతం కంటే గణనీయంగా ఎక్కువ.

# 75 శాతం సంపద సమాజానికే..! కొడుకు మరణంతో వేదాంత గ్రూప్ అధినేత సంచలన నిర్ణయం!



వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ అగర్వాల్ 49 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. స్కీయింగ్ ప్రమాదం తర్వాత కోలుకుంటుండగా గుండెపోటు రావడంతో ఆయన మరణించారు. అనిల్ అగర్వాల్ ఈ విషాద వార్తను పంచుకుంటూ, తన 75 శాతం సంపదను సమాజ సేవకు అంకితం చేస్తానని ప్రకటించారు. వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ కన్నుమూసిన విషయం తెలిసిందే. అనిల్ అగర్వాల్ స్వయంగా తన కొడుకు మరణ వార్తను పంచుకున్నారు. ఒక పోస్ట్‌లో నా ప్రియమైన కుమారుడు అగ్నివేష్ చాలా త్వరగా మమ్మల్ని విడిచిపెట్టాడు. అతనికి కేవలం 49 సంవత్సరాలే, ఆరోగ్యంగా, జీవితం, కలలతో నిండి ఉంది. యునైటెడ్ స్టేట్స్‌లో స్కీయింగ్ ప్రమాదం తర్వాత న్యూయార్క్‌లోని మౌంట్ సినాయ్ ఆసుపత్రిలో కోలుకుంటూ ఉండగా గుండెపోటు రావడంతో అగ్నివేష్ మరణించినట్లు ఆయన తెలిపారు.

### 75 శాతం సంపాదన సమాజానికి..

ఏ బిడ్డ ఆకలితో నిద్రపోకూడదని, ఏ బిడ్డ విద్యకు దూరం కాకూడదని, ప్రతి స్త్రీ తన కాళ్లపై నిలబడాలని, దేశంలోని ప్రతి యువతకు అర్థవంతమైన పని ఉండాలని మేం కలలు కన్నాం. మనం సంపాదించే ప్రతిదానిలో 75 శాతం కంటే ఎక్కువ సమాజానికి ఇస్తామని నేను హామీ ఇచ్చాను. ఈ రోజు నేను ఆ వాగ్దానాన్ని పునరుద్ఘాటిస్తున్నాను అని అనిల్ అగర్వాల్ అన్నారు. అనిల్ అగర్వాల్‌కు అగ్నివేశ్‌తో పాటు కుమార్తె ప్రియ ఉన్నారు. ఆమె వేదాంతా లిమిటెడ్ బోర్డు మెంబర్. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. వేదాంతా అనుబంధ సంస్థ తల్వండి సోబో పవర్ లిమిటెడ్‌కు అగ్నివేశ్ ఛైర్మన్. అనిల్ అగర్వాల్ నికర సంపద 330 కోట్ల డాలర్లు.

# 2026-27 బడ్జెట్‌కు డేట్ ఫిక్స్! ఈ సారి బడ్జెట్‌తో చరిత్ర సృష్టించనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్




2026-27 కేంద్ర బడ్జెట్ తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి బడ్జెట్‌ను సమర్పిస్తారు. జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంటు సమావేశాలు మొదలవుతాయి. ఈ బడ్జెట్‌లో బీమా రంగం గురించి కీలక అంశాలు ఉండొచ్చు. 2026ఉ27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి డేట్ ఫిక్స్ అయింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. జనవరి 29న ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. జనవరి 28న సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి ప్రసంగానికి హాజరు కానున్నారు. ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది రెండోసారి మాత్రమే. గతంలో ఫిబ్రవరి 28, 1999న అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా 1999ఉ2000 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

### బీమా రంగం..

2026 కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతున్న కొద్దీ బీమా రంగం కూడా అధిక కేటాయింపులు లేదా పన్ను ప్రోత్సాహకాలు వంటి స్వల్పకాలిక చర్యలకు మించి తన అంచనాలను మారుస్తోంది. దీర్ఘకాలిక వృద్ధిని నడిపించే నిర్మాణాత్మక సంస్కరణల కోసం చూస్తోంది. బీమా వ్యాప్తిని విస్తరించడం, పదవీ విరమణ భద్రతను బలోపేతం చేయడం, అన్ని విభాగాలలో రిస్క్ రక్షణను మెరుగుపరచడంపై ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని పరిశ్రమ వాటాదారులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# ప్రభాస్ 'రాజా సాబ్'.. గోల్డెన్ ఛాన్స్ ఎలా యూజ్ చేసుకుంటుందో?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన తాజా చిత్రం రాజా సాబ్ ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు రానుంది. రేపు (జనవరి 9) గ్రాండ్ గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైన ఆ సినిమాకు ఈ రోజు (జనవరి 8) రాత్రి నుంచే ప్రత్యేక ప్రీమియర్ షోలు పడనున్నాయి. ఇలాంటి సమయంలో విజయ్ నటించిన జన నాయగన్ అనూహ్య కారణాలతో వాయిదా పడటం రాజాసాబ్ కు మంచి అవకాశంగా మారింది. నిజానికి తమిళనాడు, ఓవర్సీస్ మార్కెట్లలో జన నాయగన్ అడ్వాన్స్ బుకింగ్స్ రాజాసాబ్ ను మించి కనిపించాయి. అయితే అనూహ్య పరిణామాల వల్ల జన నాయగన్ విడుదలను వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రం జనవరి 9న విడుదల కాదని స్పష్టత వచ్చింది. కొత్త విడుదల తేదీని ఈ రోజే ప్రకటించే అవకాశం ఉంది. దీంతో రాజా సాబ్ కు పోటీ లేకుండా పెద్ద ఎత్తున థియేటర్లు దక్కాయి. సీనియర్లు అంతా మెచ్చిన ఒకే ఒక్కడు! తెలుగు రాష్ట్రాల్లో భారీ ఓపెనింగ్స్ ఖాయం? రాజా సాబ్ మూవీ తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల అవుతోంది. ప్రభాస్ మార్కెట్, పండుగ వాతావరణం, పోటీ లేకపోవడం సినిమాకు ప్లస్ గా మారాయి. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా ఈ రోజు పడే ప్రీమియర్ షోల నుంచి పాజిటివ్ టాక్ వస్తే, బుకింగ్స్ ఒక్కసారిగా జంప్ అవ్వడం ఖాయం. బుకింగ్స్ ట్రెండ్స్ లో ఫుల్ చేంజ్ వస్తుంది. నార్త్, ఓవర్సీస్ లో కూడా ఆధిపత్యం పాటలతోనే హైప్ ఎక్కిస్తున్నారుగా! జన నాయగన్ వాయిదాతో నార్త్ ఇండియా, అమెరికా సహా ఇతర ఇంటర్నేషనల్ మార్కెట్లలో రాజాసాబ్ కు క్లియర్ డామినేషన్ దక్కింది. వీకెండ్ లో మెయిన్ గా రాజాసాబ్ దే హవా ఉండేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభాస్ కు నార్త్ ఇండియాలో ఇప్పటికే మంచి క్రేజ్ ఉండటంతో.. హారర్ ఫాంటసీ జానర్ కొత్తదనం కలిసి ఓపెనింగ్స్ ను మరింత పెంచే అవకాశం ఉంది. గోల్డెన్ ఛాన్స్ ను ఎలా వాడుకుంటుంది? మొత్తంగా చూస్తే రాజా సాబ్ కు ఒక గోల్డెన్ ఛాన్స్ దక్కింది. పెద్ద సినిమాల పోటీ లేకపోవడం, ప్రభాస్ స్టార్ పవర్, పాన్ ఇండియా రిలీజ్ అన్నీ కలిసి సినిమా రిజల్ట్ ను డిసైడ్ చేయనున్నాయి. అయితే గోల్డెన్ ఛాన్స్ ను పూర్తిగా వాడుకోవాలంటే ఒక్కటే కీలకం అదే మౌత్ టాక్. ప్రీమియర్ షోల నుంచే స్టోరీ, హారర్ ఎలిమెంట్స్, ఎంటర్టైన్మెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే, రాజా సాబ్ కలెక్షన్లు అంచనాలను మించే అవకాశం ఉంది. ఏదేమైనా ప్రభాస్ సినిమా ఎంతవరకు గోల్డెన్ ఛాన్స్ ను యూజ్ చేసుకుంటుందన్నది వేచి చూడాలి.



# 4.69 కోట్లతో రష్మిక నెం.1

హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ దక్కించుకుని, ఇంకా పలు తెలుగు సినిమాలు చేస్తోంది. మరో వైపు తమిళ సినిమాలు వరుసగా చేస్తూనే ఉంది. ఇక సొంత భాష అయిన కన్నడంలోనూ ఈమె సినిమాలు చేస్తూనే ఉంది. మరో వైపు బాలీవుడ్‌లో ఆగకుండా సినిమాలు చేస్తూనే ఉంది. అందుకే పాన్ ఇండియా రేంజ్‌లో ఈమెను స్టార్ హీరోయిన్ అంటూ అభిమానులు పిలుచుకుంటున్నారు. నేషనల్ క్రష్ అంటూ అభిమానులు పిలుచుకునే ఈ అమ్మడు తాజాగా నెం.1 స్థానంలో నిలిచింది. హీరోయిన్‌గా కాకుండా పన్ను చెల్లించే విషయంలో ఈమె నెం.1 గా నిలిచి అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. కేవలం హీరోయిన్‌గానే కాకుండా కుటుంబంకు చెందిన వ్యాపారాల్లోనూ భాగస్వామ్యం ఉన్న కారణంగా రష్మిక అత్యధిక పన్ను చెల్లించినట్లు తెలుస్తోంది. సీనియర్లు అంతా మెచ్చిన ఒకే ఒక్కడు! రష్మిక మందన్న నెం.1 ఒక జాతీయ మీడియా సంస్థ కథనం అనుసారంగా రష్మిక మందన్న ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూడు త్రైమాసికాలకు కలిపి ఏకంగా 4.69 కోట్ల పన్ను చెల్లించింది. కన్నడకు చెందిన హీరోయిన్స్ ఈ స్థాయిలో పన్ను చెల్లించడం చాలా అరుదుగా మాత్రమే జరుగుతుంది. పైగా రష్మిక సొంత జిల్లా అయిన కొడగు లో పన్ను చెల్లించిన వారు అందరితో పోల్చితే అత్యధిక పన్ను చెల్లింపు దారుగా రష్మిక నిలిచి నెం.1 స్థానంను దక్కించుకుంది. హీరోయిన్‌గా ఆమె చేస్తున్న వరుస సినిమాలకు కోటను కోట్ల పారితోషికం అందుకుంటూ ఉంది. పైగా ఈమె ఇటీవల లేడీ ఓరియంటెడ్ సినిమాను చేయడం వల్ల, లాభాల్లో వాటాను సైతం తీసుకుందనే వార్తలు వచ్చాయి. దాంతో ఆమె పారితోషికం అత్యధికంగా అంది ఉంటుంది అనేది చాలా మంది మాట. అందుకే ఈమె తన ఆదాయంకు తగ్గట్లుగానే భారీ మొత్తంలో పన్నును చెల్లించింది అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ాశ్రీంశీ =ఘుం - పాటలతోనే హైప్ ఎక్కిస్తున్నారుగా! ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో వచ్చిన.. రష్మిక మందన్న సినిమాల విషయానికి వస్తే ఇటీవలే ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా కమర్షియల్ ఫలితాన్ని పక్కన పెడితే ఒక మంచి డీసెంట్ ఫిల్మ్‌గా, ఆలోచింపజేసే విధంగా ఉంది అంటూ రివ్యూలు దక్కించుకుంది. మంచి సినిమాలో నటించావు అంటూ చాలా మంది రష్మిక మందన్న ను అభినందించారని తెలుస్తోంది. రష్మిక గత ఏడాదిలో ఏకంగా ఛావా, సికిందర్, కుబేరా, థామా, ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సికిందర్ మినహా మిగిలిన అన్ని సినిమాలు ఈమెకు మంచి పేరును తెచ్చి పెట్టాయి. అందుకే గత ఏడాది ఆమెకు చాలా కలిసి వచ్చిందని అంటారు. ఇక ఈ ఏడాదిలో ఈమె రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. తెలుగులో మైసా అనే సినిమాతో ఈమె పవర్ ఫుల్ పాత్ర తో కనిపించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. అతి త్వరలోనే మరిన్ని వివరాలు రావాల్సి ఉన్నాయి. ప్రభాస్ 'రాజా సాబ్'.. గోల్డెన్ ఛాన్స్ ఎలా యూజ్ చేసుకుంటుందో? విజయ్ దేవరకొండతో రష్మిక మందన్న పెళ్లి ఇక రష్మిక గత కొంత కాలంగా హీరో విజయ్ దేవరకొండతో ప్రేమలో ఉందనే వార్తలు వస్తున్నాయి. అందుకు సంబంధించిన వార్తలు జోరుగా వస్తున్నప్పటికీ కేవలం నవ్వుతూ సమాధానం చెబుతూ అన్ని ప్రశ్నలకు సమాధానాలు దాటవేస్తూ వచ్చింది. రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ వివాహ నిశ్చితార్థం పూర్తి అయిందనే వార్తలు కూడా వచ్చాయి. అతి త్వరలోనే వివాహం జరిగే అవకాశాలు ఉన్నాయి. అందుకే రష్మిక సినిమాలను ఎక్కువగా కమిట్ కావడం లేదు అని చాలా మంది అంటున్నారు. ఆ మధ్య ఒక పెద్ద ఫిల్మ్ మేకర్ స్టార్ హీరో సినిమా కథను పట్టుకుని రష్మిక మందన్న వద్దకు వెళ్లాడట. సున్నితంగా ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించిందని అంటున్నారు. అందుకు కారణం ఈ ఏడాది పెళ్లి చేసుకోబోతుందని, అందుకే సినిమాలకు ఆమె చిన్న బ్రేక్ ఇచ్చే యోచనలో ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# సంక్రాంతి చిత్రాలు.. ఒక్కొక్కటి ఒక్కో అంచనాతో



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో సంక్రాంతి సీజన్ అంటే కేవలం పండగ మాత్రమే కాదు.. బాక్సాఫీస్ కు అసలైన పరీక్ష. ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు భారీగా తరలివచ్చే ఆ సమయంలో విడుదలయ్యే సినిమాలపై అంచనాలు కూడా అదే స్థాయిలో ఉంటాయి. 2026 సంక్రాంతికి ఇప్పటికే ఐదు తెలుగు స్ట్రయిట్ మూవీస్ చిత్రాలు బరిలో నిలవగా, వాటికి నెటిజన్లు పెట్టిన ఐదు క్యాప్షన్లు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఆ సంగతులేంటో చూద్దాం. ప్రభాస్ రాజా సాబ్ ఇలా! సీనియర్లు అంతా మెచ్చిన ఒకే ఒక్కడు! పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సంక్రాంతికి రాబోతున్న అత్యంత ఇంట్రెస్టింగ్ మూవీ. హారర్ కామెడీ జానర్ లో రూపొందిన ఆ సినిమా ప్రభాస్ కెరీర్ లో ఒక ప్రయోగం. ఇప్పటివరకు భారీ యాక్షన్, పీరియాడిక్ సినిమాల్లో కనిపించిన ప్రభాస్, ఈసారి భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. అందుకే నెటిజన్లంతా ప్రయోగమని అంటున్నారు. అనగనగా ఒక రాజు యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి కెరీర్ లో ఒక్క ఫ్లాప్ కూడా చూడలేదు. ప్రతి సినిమాతో తన మార్కెట్ పెంచుకుంటూ వస్తున్న నవీన్, అనగనగా ఒక రాజుతో సంక్రాంతి బరిలో దిగుతున్నారు. ఫ్లాప్స్ లేకుండా దూకుడుతో ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. ఇప్పుడు సోషల్ మీడియాలోనూ అదే నెటిజన్లు అంటున్నారు. అదే దూకుడు కంటిన్యూ అయ్యి సినిమా హిట్ అయితే నవీన్ సక్సెస్ ట్రాక్ మరింత స్ట్రాంగ్ అవుతుంది. పాటలతోనే హైప్ ఎక్కిస్తున్నారుగా! మన శంకర వర ప్రసాద్ గారు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు సినిమా పూర్తిగా ఫ్యామిలీ ఆడియన్స్ ను టార్గెట్ చేసుకుని రూపొందింది. చిరంజీవి ఫేమ్, సంక్రాంతి సీజన్, ఫ్యామిలీ స్టోరీతో సినిమా క్లిక్ అయ్యేలా కనిపిస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్ సపోర్ట్ దక్కితే దూసుకుపోతుంది. దీంతో ఆ సినిమాకు ఫ్యామిలీ ఆడియన్స్ సపోర్ట్ అనే క్యాప్షన్ కచ్చితంగా సరిపోతుంది. భర్త మహాశయులకు విజ్ఞప్తితో ఆశలు మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి మూవీ ఆయనకు చాలా కీలకం. గత కొంతకాలంగా హిట్స్ సొంతం కాకపోవడంతో రవితేజ కమ్ బ్యాక్ మూవీగా అభిమానులు భావిస్తున్నారు. మంచి కంటెంట్ ఉంటే మళ్లీ పాత ఫామ్ లోకి రావచ్చన్న నమ్మకం అందరిలో ఉంది. అందుకే సినిమాకు కమ్ బ్యాక్ మూవీ అనే క్యాప్షన్ వినిపిస్తోంది. ప్రభాస్ 'రాజా సాబ్'.. గోల్డెన్ ఛాన్స్ ఎలా యూజ్ చేసుకుంటుందో? నారీ నారీ నడుమ మురారి కూడా మరో కమ్ బ్యాక్ ఫిల్మ్ గా నిలుస్తున్న చిత్రం శర్వానంద్ నటిస్తున్న నారీ నడుమ మురారి. ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ తో కూడిన కథతో తెరకెక్కుతున్న ఆ సినిమా, శర్వా కెరీర్ కు మళ్లీ ఊపునివ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. మొత్తానికి ప్రయోగం, సక్సెస్ ట్రాక్, ఫ్యామిలీ ఆడియన్స్ సపోర్ట్, కమ్ బ్యాక్ ఆశలు.. ఇలా ఐదు సినిమాలు ఐదు రకాల అంచనాలతో 2026 సంక్రాంతి బాక్సాఫీస్ బరిలో నిలిచాయి. చివరకు ఏ సినిమా ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# 15 ఏళ్ల తర్వాత మళ్లీ అలాంటి సినిమా చేస్తున్నా.. నా కెరీర్ బెస్ట్ పోస్టర్ అదే!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా ది రాజా సాబ్. సంక్రాంతి కానుకగా జనవరి 9న రాజా సాబ్ ప్రేక్షకుల ముందుకు రానుంది. 8వ తేదీ సాయంత్రం నుంచే రాజా సాబ్ కు ప్రీమియర్లను ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఆల్రెడీ సినిమా నుంచి రిలీజైన పోస్టర్లు, టీజర్, ట్రైలర్లు, దానికి తోడు ప్రమోషన్స్ రాజా సాబ్ పై విపరీతమైన బజ్ ను క్రియేట్ చేశాయి. సందీప్ తో రాజా సాబ్ టీమ్ స్పెషల్ ఇంటర్వ్యూ ాశ్రీంశీ =ఘుం - సీనియర్లు అంతా మెచ్చిన ఒకే ఒక్కడు! ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ ఓ స్పెషల్ ఇంటర్వ్యూను ప్లాన్ చేయగా ఆ ఇంటర్వ్యూలో ప్రభాస్ తో పాటూ ముగ్గురు హీరోయిన్లుగా నటించిన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూని ప్రముఖ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా హోస్ట్ చేయడం అందరినీ ఎట్రాక్ట్ చేస్తుంది. మేకర్స్ తాజాగా ఈ ఇంటర్వ్యూని రిలీజ్ చేయగా అందులో పలు ఇంట్రెస్టింగ్ విషయాలను రివీల్ చేశారు. డార్లింగ్ లాంటి సినిమా చేయాలనిపించింది పాటలతోనే హైప్ ఎక్కిస్తున్నారుగా! తాను 15ఏళ్ల కిందట డార్లింగ్ మూవీ చేశానని, ఆ మూవీ చాలా ఫన్నీగా, ఎంటర్టైనింగ్ గా ఉంటుందని, ఇప్పుడన్నీ యాక్షన్ సినిమాలవుతుండటంతో డ్రై గా అయిపోయినట్టు అనిపించి, మళ్లీ డార్లింగ్ లాంటి సినిమా చేయాలనిపించి మారుతికి చెప్తే, తాను రాజా సాబ్ కథను రెడీ చేశాడని, ఈ సినిమా మంచి కామెడీ హర్రర్ అవుతుందని చెప్పారు ప్రభాస్. మొదటి వారం వాళ్లతో మాట్లాడలేదు ప్రభాస్ కు అమ్మాయిలంటే సిగ్గు కదా ఎలా మ్యానేజ్ చేశారని హీరోయిన్లను అడిగితే, దానికి వారిచ్చిన ఆన్సర్ చాలా ఫన్నీ గా ఉంది. రాజా సాబ్ షూటింగ్ లో మొదటి వారం రోజులు ప్రభాస్ తమతో ఏం మాట్లాడలేదని, ఆ తర్వాత నుంచి స్లో గా మాట్లాడారని, ఆ తర్వాత అంతా సరదాగా సాగిపోయిందని, రాజా సాబ్ షూటింగ్ లో బాగా ఎంజాయ్ చేసినట్టు చెప్పారు. ప్రభాస్ 'రాజా సాబ్'.. గోల్డెన్ ఛాన్స్ ఎలా యూజ్ చేసుకుంటుందో? కెరీర్ బెస్ట్ లుక్ అదే! ఇక ఇదే ఇంటర్వ్యూలో తన తర్వాతి సినిమా స్పిరిట్ ఫస్ట్ లుక్ పై కూడా ప్రభాస్ రియాక్ట్ అయ్యారు. స్పిరిట్ మూవీ పోస్టర్ తన కెరీర్లోనే బెస్ట్ అండ్ కల్ట్ పోస్టర్ అని కామెంట్ చేశారు. సందీప్ కు ఆ ఐడియా ఎలా వచ్చిందో కానీ పోస్టర్ అదిరిపోయిందని చెప్పగా, సందీప్ దానికి బదులిస్తూ, ప్రభాస్ నుంచి బాహుబలి లాంటి మూవీ వచ్చాక ఆయన్ని ఇంకా కొత్తగా ఎలా చూపించాలా అనుకుంటున్న టైమ్ లో తనకు ఈ ఐడియా వచ్చి, ఇలా చూపించానని చెప్పారు. ఇవే కాక ఇంకా మరెన్నో విషయాలు ఈ ఇంటర్వ్యూలో ఉన్నాయి.



# దళపతి కోసం కదిలిన కోలీవుడ్ దండు!

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ నటించిన చివరి సినిమా -జన నాయగన్- రిలీజ్ వాయిదా పడిన విషయం తెలిసిందే. హెచ్.వినోద్ డైరెక్షన్‌లో కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని నిర్మించింది. తెలుగు సూపర్ హిట్ ఫిల్మ్ -భగవంత్ కేసరి- ఆధారంగా దీన్ని తెరకెక్కించినట్టుగా ట్రైలర్ రిలీజ్‌తో తేలిపోయింది. అయినా సరే సినిమాపై సర్వత్రా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. విజయ్ నటిస్తున్న చివరి సినిమా కావడంతో దీనిపై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. జనవరి 9న భారీ స్థాయిలో సంక్రాంతికి రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. సీనియర్లు అంతా మెచ్చిన ఒకే ఒక్కడు! తమిళంతో పాటు పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ ప్లాన్ చేశారు. కానీ అనివార్య కారణాల వల్ల సినిమా రిలీజ్ ఆగిపోయింది. దీనికి ప్రధాన కారణం సెన్సార్ సర్టిఫికెట్ రాకపోవడమే. గత నెల డిసెంబర్‌లో ఈ మూవీని సెన్సార్ కోసం మేకర్స్ పంపించారు. అయితే కొన్ని అభ్యంతరకర సన్నివేశాలని తొలగించాలని, కొన్ని సంభాషణలని మ్యూట్ చేయాలని సెన్యార్ బోర్డ్ సూచించిందట. అవన్నీ క్లియర్ చేసి మళ్లీ సెన్సార్‌కు పంపించగా వారి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఆ తరువాత రివిజన్ కమిటీకి దీన్ని సిఫారసు చేస్తున్నట్టుగా మేకర్స్‌కి తెలియడంతో నిర్మాణ సంస్థ మద్రాస్ హైకోర్టుని ఆశ్రయించింది. ాశ్రీంశీ =ఘుం - పాటలతోనే హైప్ ఎక్కిస్తున్నారుగా! దీనిపై వాదనలు జరిగాయి. సెన్సార్ బోర్డ్ తరుపు సొలిసిటర్ జనరల్, కేవీఎన్ ప్రొడక్షన్స్ తరుపున న్యాయవాది పరాశరన్ తమ వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలోనే సెన్సార్ బోర్డ్ తరుపు సొలిసిటర్ జనరల్ ప్యానల్‌లోని ఓ వ్యక్తి మళ్లీ అభ్యంతరాలు వ్యక్తం చేశాడని, కొత్త టీమ్‌తో మళ్లీ సెన్సార్ చేయించాలని వాదించాడు. ఇది ఎలా సాధ్యమని, రిలీజ్‌కు సమయం లేదని కేవీఎన్ ప్రొడక్షన్స్ తరుపు న్యాయవాది పరాశరన్ వాదించారు. ఇరువురి వాదనలు విన్న మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి తీర్పుని రిజర్వ్ చేశారు. తుది తీర్పుని జనవరి 9 ఉదయం వెలువరిస్తామని స్పష్టం చేశారు. ప్రభాస్ 'రాజా సాబ్'.. గోల్డెన్ ఛాన్స్ ఎలా యూజ్ చేసుకుంటుందో? దీంతో అదే రోజు రిలీజ్ కావాల్సిన -జన నాయగన్- వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కేవీఎన్ ప్రొడక్షన్స్ ఓ లెటర్‌ని విడుదల చేసింది. దీంతో విజయ్ అభిమానులు, శ్రేమోభిలాషులు సోషల్ మీడియా వేదికగా సెన్సార్ బోర్డ్‌పై ఫైర్ అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే విజయ్ కోసం కోలీవుడ్ దండు కదిలింది. నెట్టింట విజయ్‌కి మద్దతుగా పోస్టులు పెట్టడం మొదలు పెట్టింది. యాక్టర్ రవి మోహన్ స్పందిస్తూ -హృదయం బద్దలైంది. విజయ్ అన్నా..ఒక తమ్ముడిగా నీ పక్కన ఉన్న లక్షలాది తమ్ముళ్లలో ఒకడిగా నేను నీతో నిలబడ్డాను. నీకు, నీ సినిమాకు ఒక డేట్ అవసరం లేదు. నువ్వే ఒక అరంభం..ఆ డేట్ ఎప్పుడొచ్చినా సరే సంక్రాంతి మొదలవుతుంది- అని ట్వీట్ చేశాడు. ాశ్రీంశీ =ఘుం - 'కపుల్ ఫ్రెండ్లీ' ఫస్ట్ సింగిల్.. కెమిస్ట్రీ అంటే అలా ఉండాలేమో! -ఏం జరిగినా సరే ఇది భారతీయ సినిమా చరిత్రలో అతిపెద్ద వీడ్కోలు కాబోతోంది- అని వెంకట్ ప్రభు తన మద్దతు ప్రకటించాడు. సినిమాకిది టఫ్ టైమ్ అని కార్తిక్ సుబ్బరాజ్, ఇది చాలా బాధకరమని దర్శకుడు జయకుమార్, జన నాయగన్ చుట్టూ జరుగుతున్నవి చూస్తుంటే మాసీవ్ సక్సెస్ కోసం పర్‌ఫెక్ట్ స్టేజ్ సెట్టయిందని పరోక్షంగా విజయ్ రాజకీయ జీవితంపై సిబి సత్యరాజ్ కామెంట్ చేశాడు. వీరితో పాటు ఇంకా చాలా మంది కోలీవుడ్ వర్గాలు విజయ్‌కి తమ మద్దతుని తెలియజేయడంతో విజయ్ కోసం కోలీవుడ్ దండు కదిలిందని నెట్టింట ప్రచారం మొదలైంది.





# పాటలతోనే హైప్ ఎక్కిస్తున్నారుగా!

ప్రతీ ఏడాది లాగానే ఈ ఏడాది సంక్రాంతికి కూడా పలు సినిమాలు రిలీజవుతున్నాయి. అయితే ఈ ఏడాది పోటీ మరింత రసవత్తరంగా ఉండనుంది. ఈ ఇయర్ సంక్రాంతికి తెలుగులో మంచి మంచి సినిమాలే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. వాటిలో ప్రభాస్ రాజా సాబ్ జనవరి 9న రిలీజ్ కానుండగా, ఆ తర్వాత చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు జనవరి 12న రిలీజ్ కానుంది. జనవరి 13న రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, 14వ తేదీన నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజు, 15వ తేదీన శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి సినిమాలు రిలీజ్ కానుండగా ఈ సినిమాల్లో వేటికవే స్పెషల్ క్రేజ్, హైప్ ను కలిగి ఉన్నాయి. కాగా వీటిలోని మూడు సినిమాల్లోని ఒక్కో పాట ఆ సినిమాకు ఉన్న హైప్ ను ఇంకాస్త బాగా పెంచి, ఆయా సినిమాలకు బజ్ ను క్రియేట్ చేస్తున్నాయి. సీనియర్లు అంతా మెచ్చిన ఒకే ఒక్కడు! నచ్చే నచ్చే సాంగ్ కు మంచి రెస్పాన్స్ వాటిలో ముందుగా ది రాజాసాబ్ నుంచి నచ్చే నచ్చే పాట. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా నుంచి ఇప్పటికే పలు సాంగ్స్ వచ్చి ఆడియన్స్ ను అలరించగా, రీసెంట్ గా సినిమాలోని ముగ్గురు హీరోయిన్లతో వచ్చిన నచ్చే నచ్చే సాంగ్ కు ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ సాంగ్ తర్వాత సినిమాపై మరింత హైప్ వచ్చింది. హుక్ స్టెప్ సాంగ్ తో అదరగొట్టిన మెగాస్టార్ ప్రభాస్ 'రాజా సాబ్'.. గోల్డెన్ ఛాన్స్ ఎలా యూజ్ చేసుకుంటుందో? ఇక చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన మన శంకరవరప్రసాద్ గారు నుంచి ఇప్పటికే మూడు సాంగ్స్ రిలీజవగా వాటిలో వేటికవే మంచి చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. రీసెంట్ గా నాలుగో సాంగ్ గా హుక్ స్టెప్ సాంగ్ ను రిలీజ్ చేయగా ఆ సాంగ్ అందరినీ తెగ ఆకట్టుకుంటుంది. ఈ సాంగ్ లో చిరంజీవి వేసిన స్టెప్పులు సాంగ్ ను మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా చేస్తున్నాయి. హైప్ పెంచిన వామ్మో వాయ్యో సాంగ్ ఇక మాస్ మహారాజా రవితేజ నటించిన భర్త మహాశయులకు విజ్ఞప్తిలో కూడా ఇలాంటి ఓ పాట ఉంది. కిషోర్ తిరుమల దర్శకత్వంలో వస్తున్న సినిమా కావడంతో ఈ మూవీని అందరూ ఫ్యామిలీ ఎంటర్టైనర్ అనుకున్నారు. కానీ ఈ సినిమాలో ఎవరూ ఊహించని విధంగా ఇద్దరు హీరోయిన్లతో ఓ డ్యాన్స్ నెంబర్ ను పెట్టి అందరూ షాకయ్యేలా చేశారు కిషోర్ తిరుమల. వామ్మో వాయ్యో అంటూ రీసెంట్ ఈ సినిమా నుంచి రిలీజైన పాట సినిమాకు మంచి హైప్ ను తెచ్చింది. మరి ఈ సాంగ్స్ లాగానే సినిమాలు కూడా

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com